THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100040 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 312 ** హైద్రాబాద్, బుధవారం, 29-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

మహబూబ్ నగర్‌లో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

హైదరాబాద్, డిసెం 28

నిన్న మహబూబ్ నగరములో అన్నులు పోలీస్ శకటాలపై రాళ్ళు రువ్విన వాళ్లు వందల విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసుబాష్పవాయువును ప్రయోగించింది. పరీక్షలవాయిదా వేయుమని కోరుతూ ఇక్కడి పాలిటెక్నిక్ విద్యార్థులు సమ్మె చేశారు. ప్రిన్సిపాల్ పాలిటెక్నిక్ మూసివేశారు.

రాష్ట్రంలోని పది మున్సిపాల్టీలకు ఎల్. ఐ. సి. అప్పు



ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు ఈనెల 28 న ఉస్మానియా విశ్వవిద్యాలయ వార్షిక స్నాతక ప్రసంగాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి గవర్నరు శ్రీపట్టంతాను పిళ్ళై అధ్యక్షత వహించారు.

నీటి సరఫరా, డ్రయినేజీపథకాల అమలుకు రు. కోటిన్నర

హైదరాబాద్, డిసెం 28

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని 10 మున్సిపాల్టీలకు మంచినీటి సరఫరా, మురికినీటి పారుదల పథకాల అమలుకై కేంద్ర భీమా కార్పొరేషన్ ఒకటిన్నర కోటి రూపాయలను అప్పుగా ఇవ్వడానికి అంగీకరించింది.

మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చెంచురామానాయుడు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ పై అంశాన్ని వెల్లడించారు.

పై మొత్తంలో విజయవాడ మున్సిపాల్టీకి మంచినీటి సరఫరా పథకము కోసం రూ. 70 లక్షలు ప్రడయినేజీ స్కీముకోసం, రు. 18 లక్షలు నెల్లూరు మున్సిపాల్టీకి ప్రడయినేజీ స్కీముకు రూ. 20 లక్షలు కేటాయించబడినాయని ఆయన చెప్పారు.

ఇక మిగతా మొత్తాన్ని భీమవరం, ఏలూరు, కర్నూల్, తాడేపల్లి, విజయనగరము, రాజమండ్రి, తెనాలి, అమలాపురం, సూర్యాపేట్, నిర్మల్, మున్సిపాల్టీల మంచినీటి సరఫరా పథకాలకోసం కేటాయించబడిందని శ్రీ చెంచురామానాయుడు వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సాలీనా ఇచ్చేరు. 10 లక్షలను పూర్తిగా వినియోగించుకోలేకపోయినందో ఇకముందు కార్పొరేషన్‌కు గ్రాంటు ఇచ్చేముందు ప్రభుత్వం ఆలోచించవలసి వస్తుందని గూడా వీరు హెచ్చరించారు.

ప్రభుత్వం సాలీనా రు. 10 లక్షలు ఇస్తున్నా కార్పొరేషన్ ఈమొత్తాన్ని వినియోగించుకోలేక పోతున్నదని పత్రికా ప్రతినిధులకు వీరు తెలిపారు

పోలెండు నుండి న్యూయార్కు టైమ్సు విలేఖరి బహిష్కరణ

వార్సా, డిసెం 28

అపవాదులతో కూడిన అసత్యకర మైన వార్తలను సంపాదన్న ఆరోపణపై, పోలెండులోని న్యూయార్కు టైమ్సు విలేఖరిని పోలిష్ ప్రభుత్వం బహిష్కరించింది, వారం రోజుల్లో దేశాన్ని విడిపోవాలని ఆజ్ఞాపించింది.

ఈ విలేఖరి, (హాల్ బర్డ్సాం) సంవత్సరం నుండి ఇచ్చట ఉంటున్నాడు. వీరికి ముందున్న విలేఖరిని కూడా పోలిష్ ప్రభుత్వం 1959లో బహిష్కరించింది.

రక్షణనిధికి రు.18వేలు వైద్యుల విరాళము

బరోడా, డిసెం 28

ఆలిండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥ శాంతిలాల్ సేఠ్ నేడు గుజరాత్ గవర్నర్ శ్రీ నిత్యానంద కమంగోకు రు. 18 వేలు చెక్కును అసోసియేషన్ తరపున రక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

హయిదరాబాదు రేస్ క్లబ్ స్టీవర్డుల ఎన్నిక

హైదరాబాదు, డిసెం 28

డిసెంబరు 28న హైదరాబాదు రేస్ క్లబ్ రెండవ వార్షిక సమావేశం జరిగి నప్పుడు ఈ దిగువ వారు మూడేండ్ల పాటు క్లబ్ స్టీవర్డులుగా ఎన్నికయినారు.

ఎం. ఫణిలాల్ హుస్సేన్, కె. వి. గోపాలరెడ్డి, హెచ్. వి. మిస్త్రీ.

ప్రజల జీవన స్థాయి పెరగడానికి వ్యవసాయ విప్లవం అవసరం

1969 నాటికి 10 కోట్లఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 28

దేశంలో వ్యవసాయం పురాతన పద్ధతుల ద్వారా కాకుండా పరిశోధనల వలన సాధ్యమవుతున్న నూతన పద్ధతుల ద్వారా జరగడం అత్యంతావశ్యకమని నేడు ఇక్కడ కేంద్రాహార- వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నొక్కివక్కాణించారు.

ప్రజల జీవనస్థాయి పెరగడానికి వేద్యపు పని విధానాలలో ఒకరకమైన విప్లవం రావాలని, పరిశోధనలు, పొదుపు, కోత మొదలయిన వాటిని శాస్త్రీయ పద్ధతుల ద్వారా జరిపితే ఆ విప్లవం సాధ్యమవుతుందని ఆహార మంత్రి అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో స్నాతకోపన్యాసమిస్తూ పై అంశాలను వెల్లడించారు.

వ్యవసాయ దారులకు తోడ్పడుతున్న ఎక్స్‌టెన్షన్ వర్కర్లు వ్యవసాయంలో జరుగుతున్న నూతన పరిశోధనలను వెను వెంటనే తెలుసుకుంటూ ఉండాలి. ఆ పరిశోధనల అమలునకు పరాయపడి రైతులకు వాటి ప్రయోజనాలను చూపి, పరిశోధనలకు - వాటి అమలునకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు రైతులు పొలాలలో ప్రత్యక్షంగా వాటి అమలును పరిశీలించి, అయా పరికరాలను కోరుకోవాలని ఆహారమంత్రి చెప్పారు.

ఆహార సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారాన్ని కోరేపక్షంలో జనాభా పెరుగుదల అరికట్టబడాలి. విదేశాల నుండి అరువు తెచ్చుకొన్న పద్ధతుల ద్వారా కాకుండా మనశాస్త్రవేత్తలు జనాభా రేటు తగ్గించునకు అవసరమైన నూతన పద్ధతులను కనిపెట్టవలసిన అవసరం ఉంది. దేశంలోని వివిధ పరిశోధనా సంస్థలు సంయుక్త కార్యక్రమం క్రింద కుటుంబ నియంత్రణకై కొత్త పద్ధతులను కనిపెట్టాలని ఆయన కోరారు.

ఈ సందర్భంలో ఆహారమంత్రి అధికోత్పత్తి గురించి చెబుతూ దేశములో కాయగూరలు, పండ్లు మొదలయిన వాటి ఉత్పత్తిని, మాంసాహారం కోసం ఉపయోగపడే వాటిని అధికం చేయడం ప్రస్తుతం అవసరమని చెప్పారు.

ప్రస్తుతం దేశంలో మొత్తం 80 కోట్ల ఎకరాల భూమి సాగుబడిక్రింద ఉంది. 1969 మహాత్మాగాంధీశతజయంతి నాటికి వాటిలో 10 కోట్ల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యాలు కలిగించే అంచనా ఉందని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

రైతులు నీటిపారుదల సౌకర్యాలు ఉన్న పొలాల నుండి ప్రతి హెక్టారుకు యేటా తక్కువలో తక్కువ 5 టన్నుల ధాన్యాన్ని పండించాలని ఆయన కోరారు. ప్రస్తుతం దేశంలో వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తల పరిశోధనల అవసరం చాలాఉంది. ప్రత్యేక నిపుణులు ఇతర సిబ్బందిని పెంచడంతో పాటు సుశిక్షితులయిన వారే రంగంలోకి రావాలని ఆహార మంత్రి అన్నారు.

దేశస్థితి క్షీణిస్తున్నందుకు కారణం ప్రజలలో అవిద్య

తర్కతీర్థ లక్ష్మణశాస్త్రి జోషి అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 28

ఆధునిక మానవుడు భూతకాలం నుండి విముక్తి పొందినా ఆ విముక్తి నూతన విలువలను సంతరించలేకపోయినందు వలన ఇక్కడ ప్రసంగిస్తూ తర్కతీర్థ లక్ష్మణశాస్త్రి జోషి వక్కాణించారు.

రేషనలిస్టు సంస్థ ఆధ్వర్యాన వై. యమ్.బి.యస్. హాల్ (సుల్తాన్ బజారు)లో జరిగిన సమావేశంలో శ్రీజోషి "భారతీయ సాహిత్యంలో పునరుజ్జీవనము" అనే అంశంపై ఉపన్యసించారు. దేశంలోని పరిస్థితులు దిగజారుతున్నందుకు ముఖ్యకారణం ప్రజలలో 90 శాతంవున్న అవిద్యయేనని ఆయన అన్నారు. కళను నిర్వర్తించడం పాధ్యం కాదనీ, నిర్వహించే ప్రయత్నము జరిగినప్పుడల్లా అది వైఫల్యమే అవుతున్నదని శ్రీ జోషి అభిప్రాయము వెలిబుచ్చారు. ఉపన్యాసం ముగిసిన తరువాత చర్చ జరిగింది. ఆ తర్వాత శ్రీ యమ్ కె. ఆచార్య వందన సమర్పణ చేశారు.

శ్రీ బచ్చు వీరన్న అంత్య క్రియలు

నికింజాబాదు, డిసెం 28

రాష్ట్ర సమాచార కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి తండ్రి, ప్రముఖ వ్యాపారస్తులు అయిన శ్రీ బచ్చు వీరన్న అంత్యక్రియలు నేడు బన్సీలాల్ పేట శ్మశానములో ఉదయం జరిగాయి.

నికింజాబాదులోని గాంధీ విగ్రహము నుండి ఊరేగింపు ఉదయము 11-30 లకు బైలుదేరింది. ఈ శవ ఊరేగింపులో పలువురు రాజకీయ ముఖ్యులు, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు

నేడు సంతాప సూచకంగా అన్ని పెండింగారు, పత్రి, ధాన్యము మార్కెట్లన్నీ మూసివేయబడ్డాయి.

శ్రీమతి వాణీ రమణారావుపై అవిశ్వాస తీర్మానం

హైకోర్టు స్టే ఆర్డర్

హైదరాబాద్, డిసెం 28

భద్రాచలం పంచాయతీ సమితి అధ్యక్షురాలు శ్రీమతి వి. వాణీ రమణారావుపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించుటకు ఆవరి 5వ తేదీన ఏర్పాటు చేయదలిచిన పంచాయతీ సమితి సమావేశానికి స్టే ఆర్డర్ నుఇస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వో. కిషన్ జడ్జి కె.వి.ఎల్. నరసింహం నేడు ఉత్తరువు చేశారు.

శ్రీమతి వాణీరమణారావు పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై ఈ ఉత్తర్వు ఇవ్వబడినది.

అమెరికాలో క్రిస్టమస్ మరణాలు: 712

షికాగో, డిసెం 28

ఇంత వరకూ క్రిస్టమస్ పండుగ సందర్భంలో సంభవించినన్ని మరణాలు ఈ సంవత్సరం అమెరికాలో సంభవించాయి. అమెరికా రోడ్డు ప్రమాదాల నివారణ సంఘం అంచనాల ప్రకారం ఈ సంవత్సరం 712 మంది రోడ్డు ప్రమాదాలలో మరణించారు.

బిటన్‌లో ఈ సందర్భంలో సంభవించే మరణాలు గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం తగ్గాయి. గత సంవత్సరం కారు ప్రమాదాలలో 71 మంది మరణించగా ఈ సంవత్సరం 55 మంది మాత్రమే మరణించారు.

ప్రతివారికి కోరినప్పుడెల్లా వైద్య సౌకర్యం

41 వ మెడికల్ కాన్ఫరెన్స్‌లో డా॥ సేఠ్ ప్రబోధం: ప్రజల స్థితిగతుల్ని దృష్టిలో ఉంచుకొని పాక్టీసుచేయాలని శ్రీకానుంగోసలహా

బరోడా, డిసెం 28

ముప్పుందు ప్రజారోగ్య వైద్య సమస్యలను ఎదుర్కొనేందుకు అనువైన పద్ధతులు తయారుచేయడానికి వీలుగా వైద్య వృత్తిలోని వారంతా ధ్యయన సంఘాలుగా ఏర్పడి పరిశోధనలు జరుపాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥ శాంతిలాల్ సి. సేఠ్ నేడు సూచించారు.

ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్ 41 వ సమావేశం నేడిక్కడ జరిగింది.

డా॥ సేఠ్ అధ్యక్షోపన్యాసమిస్తూ నిజాయితీ పూర్వకమైన నిష్పాక్షికమైన ఆలోచనా పైఖరి కొనసాగేట్లయితే ఇటు వైద్య వృత్తికి అటు ప్రజా సంక్షేమానికి ప్రయోజనకరమైన ఒక విధానం లభ్యంకాగలదని తాను విశ్వసిస్తున్నానన్నారు.

ఉన్న అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి పరిశీలించాలి. లోటుపాట్లన్నీ శక్తి చేయబడాలి. నిర్మాణాత్మక కార్యక్రమాల తయారీకై తోడ్పాటు నివ్వాలి. ఈ పద్ధతిని అన్ని రాష్ట్రాలలోనూ అధ్యయన సంఘాలు పనిచేస్తే భారతీయ వైద్యవృత్తి ఎంతగానో ప్రగతిని సాధించగలదని డా॥ సేఠ్ వివరించారు.

దేశావసరాల నిమిత్తము అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాస్థాయిని అభివృద్ధి పరచడానికి అన్ని వృత్తి వర్గాలవారూ సహకరించి అధ్యయనముచేసి సమగ్ర పథకాల్ని తయారు చేయవలసిన అవసరత కూడా లేకపోలేదని డా॥ సేఠ్ అన్నారు. వైద్యసర్వీసుల పాశ్చాత్యకోణాన్ని తొలగించాలనీ గ్రామాల్లో పట్టణాల్లో లభించే వైద్యసౌకర్యాలమధ్య వ్యత్యాసము ఉండరాదనీ ఆయన హెచ్చరించారు. జీవించడము ఎలా, ఏ ఆహారము గైకొనాలి, ఎలా గైకొనాలి మున్నగు ఆరోగ్య సూచనలు నిర్ధారితాలపై గ్రామాలలో ప్రజలకు విజ్ఞానము అందజేయడము అవసరమని ఆయన సూచించారు. ఇందువల్ల గ్రామీణ వైద్యస్థాయి పెంపొందగలన్నారు.

డా॥ శాంతిలాల్ సేఠ్ గ్రామాలకు వైద్యులు పోవడానికి ఎక్కువ సుముఖత చూపని సమస్యను ప్రస్తావించి దీనికి ముఖ్య కారణాలు వ్యక్తిగతమైనవి, వృత్తిగతమైనవి అన్నారు. సరిగా మందులు లేకపోవడము పరికరాలు లేకపోవడము వృత్తిగతమైన ఇబ్బందులైతే సరైన గృహవసతులు లేకపోవడము సామాజికముగా తోడులేమి తీవ్రతము గడవవలసి రావడము రాకపోకల సౌకర్యాలు లేకపోవడము మున్నగునవి వృత్తిగతమైన ఇబ్బందులని ఆయన పేర్కొన్నారు. యువ వైద్యులు గ్రామాలకు వెళ్ళి పనిచేసేందుకు తగినంత ప్రోత్సాహక పరిస్థితులు రకరకాలుగా లోపిస్తున్నాయని కూడా ఆయన అన్నారు.

ప్రయివేటు ప్రాక్టీస్ చేసుకుంటున్న డాక్టర్లనుగ్రామాల్లోనుపట్టణాల్లోను కూడా ఆరోగ్య సర్వీసుల పథకం క్రిందికి తేవాలనీ దేశం పలుమూలాల డాక్టర్లను పంపి ప్రజలకు సౌకర్యం కలిగించేట్లు ప్రభుత్వం కృషి చేయాలనీ డా॥ సేఠ్ అన్నారు. ప్రజారోగ్య వ్యవహారాల్ని కూడా కొనగోలు సరుకుల స్థాయికి దిగజారరాదని ఆయన అన్నారు. ఎవరికి అవసరమైతే వారికెల్లా కోరినప్పుడెల్లా వైద్య సౌకర్యం అందుబాటులో ఉండాలి అని డా॥ సేఠ్ లక్ష్యాన్ని నిర్వచించారు. విజయవంతమైన ప్రజారోగ్య కార్యక్రమానికి వైద్య విద్య పునాది కాగలదన్నారు. ఆరోగ్య వ్యవహారాలపట్ల ప్రజల్లో అన్నివిధాలా ప్రచారంచేసి ఆరోగ్యంపట్ల ప్రజలకు నిర్మాణాత్మకమైన దృక్పథం కలిగించాలని డా॥ సేఠ్ కోరారు. టీకర్లు, నర్సులు, సామాజిక కార్యకర్తలకు సర్వీసులో వైద్య విద్యా సూచనలు విజ్ఞానం కల్పించడం అవసరమని ఆయన కోరారు.

ఆయుర్వేద, యునాని, హోమ్యోపతి వైద్య విధానాల్ని కేవలం పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో మాత్రమే గుర్తించాలని డా॥ సేఠ్ అభిప్రాయం వెల్లడించారు. వైద్యంలో స్వల్పకాల కోర్సుల్ని తిరిగి ప్రారంభించడాన్ని దాని ప్రయోజనాలను సవాలుచేస్తూ

(చివరి పేజీ చూడుడు)

హెచ్.యమ్.టి. ఉత్పత్తులను విదేశాల్లో అమ్మడం అవసరం

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాటిల్ అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 28

హిందుస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో తయారైన వాటిని విదేశాల్లో ముఖ్యంగా యూరోప్, అమెరికాలలో అమ్మడానికి కృషిజరుగవలసివుందని హెచ్.యమ్.టి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.ఎం.పాటిల్ నేడిక్కడ ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ పాటిల్ ఇక్కడ హైదరాబాద్ ప్రెస్-రిపోర్టర్స్ గిల్డులో ప్రసంగించారు. అమెరికా గత సంవత్సరము ఇటలీ, జర్మనీ తదితర దేశాల నుండి రూ 18 కోట్లు విలువచేసే యంత్ర పరికరాలను దిగుమతి చేసుకుంది. అమెరికాలో యంత్ర పరికరాలకు వున్న మార్కెట్టును హెచ్. యమ్. టి. కూడా పోటీ ధరలతో ఎదుర్కొంటే మనం కూడా యంత్ర పరికరాలను ఎగుమతి చేయవచ్చునని ఆయన చెప్పారు.

హెచ్.యమ్ టి. ఉత్పత్తి చేస్తున్న పరికరాలు సాధారణముగా మంచి నాణ్యత కలిగినవి కావడంవల్ల కొన్ని యూరోపియన్ దేశాలలో లభించే పరికరాలకంటే ఎక్కువ ధర కలవి. అమెరికాలో మంచిని కాస్త పాతబడిన యంత్ర పరికరాలను కొన ధరలో అమ్ముతున్నారు. అయినా భారతదేశం తన యంత్ర పరికరాలను యెగుమతి చేసే అవకాశాలున్నాయి. అమెరికా ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని దేశాల నుండి యంత్ర పరికరాలను దిగుమతి చేసుకోడం ముదావహం అని శ్రీ పాటిల్ వివరించారు.

హెచ్.యమ్ టి లాంటి ప్రభుత్వ రంగంలోని కర్మాగారాలకు సంపూర్ణ స్వతంత్ర ప్రతిపత్తిని ఇచ్చిన పక్షంలో ఈ సంస్థలు తమ ఆశయాలను నెరవేర్చుకోగలవని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగంలోని యూనిట్లలో పని చేసే ఆపరేటివ్ సిబ్బందిపట్ల విశ్వాసం అవసరం వారందరికి ఆపరేటివ్ స్వేచ్ఛ వుండడం ఈ కర్మాగారాల అభివృద్ధికి మొదటిమెట్టు అని ఆయన పేర్కొన్నారు.

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం

ఖిలాయి, డిసెంబర్ 28

భారతదేశంలో కిల్లా పెద్దదగు 500 టన్నుల శక్తిగల కొలిమికి ఖిలాయి ఉక్కు కర్మాగారంలో కేంద్ర ఉక్కు గనుల మంత్రి ఎన్. సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ కర్మాగారంయొక్క నం. 2 మిక్సర్‌కుగూడా ప్రారంభోత్సవం చేశారు దీనిశక్తి 18 వేల టన్నులు.

విమానాలకు ఇంధనం వేసే కొత్తపరికరం

లండన్, డిసెం 28

విమానాలలో తేలికగా, సులభముగా ఇంధనం వేయడానికి ఉపయోగపడే కప్లింగ్ పరికరాన్ని పక్లయ్ చేయవలసినదిగా బిటన్‌లో ఒక సంస్థను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కోరినది. ఇంధనం చేరవేసే వాహనం జాలూకు హోజ్‌ను విమానానికి కలపడానికి ఈ కప్లింగ్ పరికరం వినికివస్తుంది. దీనిని ఉపయోగించి విమానాన్ని ఇంధనంతో నింపడంసులభం. ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. ఇట్టివి 50 కప్లింగ్‌లు ఇప్పుడు వివిధ విమానయాన సంస్థలలో వాడుకలో ఉన్నవి.

డిసెంబర్ 26న ఝూంగర్ వద్ద 7 గురు పాక్ సైనికులు హతం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

జమ్మూ - కాశ్మీర్‌లోని వాస్తవ రేఖా విభాగంలో ఝూంగర్ ఈ శాన్య దిశలో డిసెంబర్ 26వతారీఖులవిరమణ రేఖను ఉల్లంఘించి 28 మంది పాకిస్తాన్ సైనికులుమనభూభాగంలోకి చొచ్చుకు రావడానికి ప్రయత్నించినట్లు భారత సైనికులకాల్పులకు 7 గురు పాక్ సైనికులు హతం అయ్యారు.

డిసెంబర్ 26 వ తేదీ పోర్ విభాగంలోని ఆర్చోగిల్ జాలు వద్ద పాక్ సైనికదళాలు కాల్పుల విరమణ రేఖ ఉల్లంఘించి ప్రవేశించాయి. భారత ప్రభుత్వం యీ ఉల్లంఘనపట్ల తమ నిరసన లేఖను పంపింది.

డిసెంబర్ 25, 26 లలో జమ్మూ - కాశ్మీర్‌లోని మెధర్, వాస్తవ రేఖా విభాగాలలో భారతస్థావరాలపై పాక్ సైనికులుకవ్వింపుచర్యలు సాగించారు

ఆ తేదీలలోనే పాక్ సైనికులు పూంచ్, అఖ్నూర్, సియాల్‌కోట్, లాహోర్ విభాగాలలో కొత్త కందకాలను తవ్వితమ స్థావరాలను కట్టుకట్టుకొనేదుకు మన సైనికులు గమనించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్, కచ్ రాబట్టుకోవాలి

జనసంఘ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ డిమాండు

కర్నూలు, డిసెం 28

మునుపు కచ్‌కాదున ప్రాంతంపై పాకిస్తాన్ దాడిజరిపిన సందర్భంగా ఉభయదేశాల మధ్య చర్చలు జరిగి ఒప్పందం కుదిరిన తర్వాత సంభవించిన దేమిటో తెలుసు కాబట్టి అయూబ్ ఖాన్‌తో కాశ్మీరు ఆట్ పగరములో భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చర్చలు జరిపితే ఏమి ఫలితము ఉంటుందన్న విషయమై ప్రజలలో సందేహం ఉన్నదని భారతీయజనసంఘ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ ఇక్కడ అన్నారు.

కచ్ ఒప్పందమే భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు అనువయినదికాదని ఆయన గతరాత్రి బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

పాకిస్తాన్‌పట్ల భారత దేశం అనుసరించదగిన పైఖరిపై జాతి ప్రజల అభిప్రాయాలను సేరంచే దుకు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ దేశంలో వివిధ ప్రదేశాలందు పర్యటిస్తున్నారు.

గుండ్రిల్ల సమావేశాలలో పరిశీలించదగిన సమస్య కాదు కాశ్మీర్ సమస్య. కాశ్మీర్ భారతాంతర్భాగం. కాశ్మీర్‌లో కించిత్తు భాగమైనా వదలడానికి ఎవరికీ హక్కులేదు. పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌ను కచ్‌ను భారత దేశానికి అప్పగించాలన్నదే నేటి డిమాండుఅని శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ స్పష్టపరిచారు. పాకిస్తాన్‌పట్ల రాజీపడ్డతిని అనుసరించడం ప్రజలకుఇష్టంలేదని ప్రతిధ్వని తెలిపినట్లాయన అన్నారు.

శ్రీ వ్యాస్ అనంతపూర్లో కూడా ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ప్రజాభిమానాన్ని సంపాదించినట్లాయనచెప్పారు. మంత్రులుఅనేపలు కాటక ప్రాంతమైన అనంతపూర్ జిల్లాలో పర్యటించారే గాని ప్రజలకు తక్షణ సహాయం ఏమీ కల్పించలేదని ఆయన విమర్శించారు.

నల్లకుంటలో రేడియో శ్రోతలసంఘంఏర్పాటు

శ్రీమతి సులోచనారెడ్డిఅధ్యక్షత

హైదరాబాదు, డిసెం 28

నల్లకుంటలో శ్రీమండలి అనుపేరుతో రేడియో శ్రోతల సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. దానికి శ్రీమతి సులోచనారెడ్డి అధ్యక్షురాలుగా, కుమారి కె. ఉషశ్రీకార్యదర్శినిగా, కుమారి ఎ.సులోచనకోశాధిపతిగా ఎన్నుకోబడ్డారు. రేడియో అక్కయ్య (శ్రీమతి యస్. శామేశ్వరి) ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

coal—cloth

పండుగకు పసందైన విందు

ఆకర్షణీయ రంగులలో అత్యధునాతనమైనవి మరియు అందమైన డిజైనుల కాలికట్-ప్రింటెడ్ చీరెలు కాలిసింధ్ చీరెలు మరియు పాప్లిన్స్, బుష్‌షర్టింగ్స్, డ్రెస్ మెటీరియల్స్ డోమతెరలు, బ్లాంకెట్స్ మొదలగునవి.

4-1-851, అబిడ్స్ రోడ్, హైదరాబాద్: ఫోన్ నెం. 46852

జాతీయ రక్షణ నిధికి విరాళం సమర్పించి దేశరక్షణకు తోడ్పడండి

నిజామాబాద్ జిల్లా టార్జెట్ రూపాయలు 21 లక్షలు

స్థల విరాళం:

ది నిజామాబాద్ బీడి మజ్‌దూర్ సంఘ్ నిజామాబాద్

బహిరంగ ప్రకటన

ఇరుకు సంబంధించిన వారందరికి తెల్పునదేమనగా నా క్లయింట్లు మెదక్ జిల్లా, సిద్దిపేట తాలూకా గుడిగంటల గ్రామనివాసులు శ్రీమతి కె. గౌతమ్మ మరియు శ్రీ పైరయ్య గారలు పైన పేర్కొన్న గుడిగంటల గ్రామంలో గల సర్వేనెంబర్లు 155, 910, 1158, 1282, 1084 మరియు 1085 వ్యవసాయ భూములకు యజమానులైయున్నారు. అదే గ్రామనివాసియైన శ్రీ జగ్గారెడ్డి గారి దుర్గారెడ్డి అనే వ్యక్తి నా క్లయింట్లకు తెలపకుండా అనధికారికంగా పైన పేర్కొన్న ఆస్తుల విక్రయించుచున్నట్లు నా క్లయింట్లకు తెలియవచ్చినది. కావున పరిధంగాను పైన పేర్కొన్న ఆస్తుల అమ్ముటకు దుర్గారెడ్డికి పరిధమైన హక్కులేదు. కావున ఎవరైన పై ఆస్తుల గురించి శ్రీ దుర్గారెడ్డితో పరిధమైన అమ్మకపు వ్యవహారములు జరిపేయెడల అట్టి వ్యవహారములు నా క్లయింట్లను పరిధంగాను బద్ధులనే యవు; అట్టి వాటికి వారే బాధ్యులగుదురు.

సం) ఎస్. రామచంద్రన్
&
బి. వి. రాఘవన్
అడ్వొకేట్స్, బర్కత్ బిల్డింగ్స్,
గన్‌ఫౌండ్రి, హైదరాబాద్.

సెంట్రల్ రైల్వే నోటీస్

ఉందానగర్ - మేడ్చల్ స్టేషన్ల మధ్యన నడుస్తున్న స్థానిక రైళ్ళవేళలలో 1-1-1966 నుండి కొద్దిమార్పులు గలవని ప్రజలకు తెల్పనైనది. మార్పబడిన వేళల సంబంధించిన స్టేషన్ల నుండి పొందవచ్చును.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టి కారణము వల్లనైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ ధాహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన కొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00 నుండి 1-00 గం., సా॥ 4-00 నుండి 9-00 గం.

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
అజీజియాహోటల్, వెనుక సందులో
బాంబ్లిక్ మన్, హైదరాబాద్.

అమ్మకము

- బి. ఎ. యస్. మిలటరీమోడల్, నార్టన్ 47 మోడల్, మాన్ లెస్ మిలటరీ మోడల్, లాంబెర్టా మరియు విస్పా.
- అప్రిస్ 39, హిందుస్తాన్ 48, 52, ప్లాండర్డు 89, 61; అంబాసిడర్ 60, 61.

అన్నియు మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్నవి. సా॥ 2-00 గం॥ నుండి 8-00 గం॥ ల మధ్య స్వయంగా కలుసుకొని సంప్రదించవచ్చును. లేక 46886 నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకొనవచ్చును.

ప్యారమౌంట్ సర్వీస్ సెంటర్
బాకుషా ఇబాదత్‌ఖానా,
మూసానీ దగ్గర, హైదరాబాద్-24.

30 వ సంయుక్త వారం

నేడే చూడండి
జి.ఆర్.పిక్చర్స్
వక్రం
ఈస్టమన్‌కలర్
సాధనానుసలదళ్
రాజకుమారి
బసంత్ అజంతా
హైదరాబాద్ నిజాంబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

సాదియా లిబర్టీ విజయ
కరంగాబాద్ వాంబేడ్ మన్మకొండ
-మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిమిటెడ్

చాంద్ర విశ్వావసు నం॥
పుష్య శుద్ధ షష్ఠి సా 4-13
పూర్వాభాద్ర తె 5-37
ఉ॥ 10-59 మొ॥ 12-46 వరకు
(శాలివాహనశకము: 8-10-1887)
29-12-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

29 డిసెంబరు 1965 బుధవారం

పారిశ్రామిక రంగంలో జపాను పాఠాలు

—(o)—

బొంబాయిలో రెండు రోజుల క్రిందట "సకురామారు" అను జపాను ఓడమీద జపాను పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవము జరుపుచు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మనూభాయి షా జపాను పారిశ్రామిక ప్రగతిని గురించి, అక్కడి పారిశ్రామిక వ్యవస్థలోని మెలకువలను గురించి చెప్పిన వివరాలు చాల ముఖ్యమైనవి. జపాను పారిశ్రామిక అభ్యున్నతికి కారణమైన విషయాలన్నిటిని భారత పారిశ్రామిక వేత్తలు జాగ్రత్తగా గమనించి, పరిశీలించి మన దేశములో ఆచరణలో పెట్టవలసియున్నది. జపాను పారిశ్రామిక ప్రగతి ప్రాధాన్యమును వికరించుచు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయి షా యిదే విషయాన్ని నొక్కి చెప్పినారు. పారిశ్రామిక రంగములో, వ్యవసాయ తదితర రంగాలలోవలె గూడ మనము జపాను నుండి యెన్నో పాఠాలను నేర్చుకొనవలసి యున్నదనుటలో యెంత మాత్రము సందేహము లేదు. ఈ సంగతిని మన పారిశ్రామిక వేత్తలు, ప్రత్యేకించి పాశ్చాత్య రాజ్యాలవైపు చీటికి మాటికి పరికించుచున్న పారిశ్రామిక వేత్తలు, యెంత తొందరగా గుర్తించి నచో అంత మంచిది.

"సకురామారు" ఓడ మీద జపాను పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవము జరుపుచు శ్రీ మనూభాయి షా తెలిపిన ఒక విషయము మనకు ఆశ్చర్యాన్ని కలిగించగలదు; టోక్యో నగరములో ప్రతిరోజు చెత్త చెదారమునుండి 60 టన్నుల యెరువులు తయారు చేయబడుచున్నవని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య మంత్రి వెల్లడించినారు. టోక్యో నగరములోని చెత్తచెదారాన్ని గూడ జపాను పారిశ్రామిక వేత్తలు యెంత సద్వినియోగము చేయుచున్నారో యిందువలన మనకు స్పష్టమగుచున్నది. జపాను పరిశ్రమలలో యేవస్తువు గూడ వృధాకాదని, ప్రతి వస్తువును జపాను పరిశ్రమలలో సద్వినియోగము చేయుట జరుగుచున్నదని, వృధాచేయకపోవడము జపాను ఆర్థిక వ్యవస్థలోని అతి ముఖ్యమైన అంశమని శ్రీ మనూభాయి షా తెలిపినారు. వాణ్యత కలిగిన వస్తువుల ఉత్పత్తిలో జపాను తరువాతనే ప్రపంచములోని మరే యితర దేశాన్నైనా పేర్కొనవలెనని గూడ శ్రీ షా వివరించినారు. ప్రతి వస్తువును వృధాకాకుండా జాగ్రత్తగా వినియోగము చేయడములోను, వాణ్యత కలిగిన వస్తువుల ఉత్పత్తిలోను భారత పారిశ్రామిక వేత్తలు జపాను నుండి పాఠాలు నేర్చుకొనవలెనని శ్రీ షా విశద పరచినారు.

మన దేశము, ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దిగుమతులను తగ్గించి యెగుమతులను హెచ్చించడానికి, ప్రపంచ మార్కెట్‌లో యితర దేశాల పోటీని ఎట్టుకొనడానికి జపాను పారిశ్రామిక వ్యవస్థ కీలక సూత్రాలను ఆదర్శముగా తీసుకొనవలసి యుండును. జపాను యింతటి కృషిచేసినది గనుకనే రెండవ ప్రపంచ సంగ్రామము తరువాత పారిశ్రామిక, టెక్నాలజీ రంగాలలో బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించగలిగినది. ఆసియాలో అన్ని దేశాల యందు ఉక్కు ఉత్పత్తిలో జపానుదే అగ్రస్థానము గనుక జపాను మన దేశములో ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించవలెనని శ్రీ షా చేసిన సూచన యెన్నో విధాలా ప్రయోజనకరమైనది; జపాను సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడానికి, అక్కడి పారిశ్రామిక కౌశలాన్ని మనము గ్రహించడానికి యిది యెంతగానో తోడ్పడగలదు గడచిన అయిదు సంవత్సరాలలో మన రెండు దేశాల వాణిజ్యము రెండింతలైనది, అయితే యిది సంతృప్తికరమయినదని చెప్పలేము. ఇకముందు ముందు జపాను — భారత దేశాల మధ్య వాణిజ్యముతోబాటు ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక సహకారము గూడ యితోధికము కావలసి యుండును.

విశ్వవిద్యాలయాల్లో విద్యాభ్యుదయం

లోకసభ స్పీకర్ శ్రీ హుకుం సింగ్ సలహాలు

భువనేశ్వర్, డిసెంబర్ 28

విశ్వవిద్యాలయాల్లో విద్యా పరిమాణాలు అభివృద్ధి కార్యక్రమములో గట్టిగా పని చేయు అనుభవంగల కొందరు ఆచార్యులను ప్రోగుచేసి వారిని ఆయా విశ్వవిద్యాలయాలకు పంపిన బాగుండునని లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ సూచించారు.

శ్రీ హుకుమ్‌సింగ్ వ్యవసాయ సాంకేతిక ఒరిస్సా విశ్వవిద్యాలయ మూడవ స్నాతకోపన్యాసమిస్తూ ఈ విషయాన్ని వెల్లడిచేసి ఇట్టి ఆచార్యులను విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ వారి అధ్యక్షుడైన ప్రొగురెయ్యాలని కూడా సలహానిచ్చారు.

ఈ విధంగా ప్రోగుచేయబడిన ఆచార్యులకు ఇతరులకంటే ఎక్కువ వేతనాలిచ్చి, వీరిని వివిధ విశ్వవిద్యాలయాలకు నిర్ణీతకాలం పని చేయుటకు డిప్యూటేషన్ యివ్వాలని, వీరుకాక రిటైరైన ఆచార్యులు వారి వారి సబ్జెక్టులలో మంచి విజ్ఞానము అనుభవము కలిగియున్న అట్టి వారిని కూడా ఈ పనికి నియమించవచ్చునని శ్రీ హుకుమ్ సింగ్ అన్నారు.

విద్యార్థులకు నిర్బంధింపబడిన అధ్యయనాంశాల్లో ముఖ్యముగా ఉన్నత స్థాయిలో, వారు విశ్వవిద్యాలయంలో ప్రవేశించు సమయానికి, వారిని తగురీతి తయారిగా ఉండాలని కూడా ఆయన సూచించారు.

విద్యాస్థాయి అభివృద్ధి చేయుటకు గమనించవలసిన మరియొక ముఖ్యాంశము ప్రతి విశ్వవిద్యాలయం అన్ని శాఖలలో కోర్సులు ప్రారంభించాలను వెర్రిమాని ఒక్కొక్క విశ్వవిద్యాలయంలో అచ్చట ఉండు నిధులు ఆచార్యుల ననుసరించి ఒక్కొక్క శాఖలో ప్రత్యేక కృషి జరిపిన బాగుండునని ఆయన సూచించారు.

అఖిల భారత నగర నిర్మాణ ప్రణాళికా సదస్సు

రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెం 28

నగర, గ్రామీణ ప్రాంతాల నిర్మాణ సదస్సు 14వ వార్షిక సభలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవము జరిపారు. ఈ సభలు ఐదురోజులపాటు జరుగుతాయి. దేశం నలుచెరగుల నుండి ఈ సభలకు మూడువందలమంది ప్రతినిధులువచ్చారు

క్రిస్మస్ వేడుకలమధ్య లండన్ నగరం.

రచయితగా గాంధీజీ

గత 60 ఏళ్ళ జీవితంలోనూ తాను అదృష్టంగా భావించే విషయాన్ని పేర్కొనుమని వాతరం వారిని ఎవరినైనా అడిగితే "గాంధీ యుగంలో జన్మించడం" అని సమాధానం వస్తుంది. ఇదివరకు వర్ధిల్లుదు అనే ఇంగ్లీషు కవికూడా ఫ్రెంచి విప్లవకాలంలో తాను జీవించివుండడము తన అదృష్టంగా భావిస్తున్నానని ఒకానొక పద్యరచనలో చెప్పుకున్నారు.

నాకు అప్పటికి 16 ఏళ్ళు. గాంధీ మహాత్ముని తొలిదర్శనము నాకు అప్పుడే అయింది. నేను చదువుకుంటున్న మద్రాసు క్రైస్తవ కళాశాల ఆవరణలో ఒక బహిరంగ సభలో ప్రసంగించడానికి గాంధీజీఅక్కడకు వచ్చారు.

ఆయన మద్రాసుకు అప్పుడే మొదటిసారిగా వచ్చారు. అప్పటికి కొద్దికాలముందే ఆయన బహిరంగసభలలో ప్రసంగించడంప్రారంభించారు ఆయన ప్రసంగం నాపై ఎట్టి ప్రభావాన్ని ప్రసరించిందో అప్పుడేనేను డైరీలో వ్రాసుకున్నాను. "బహు ప్రపంచాలు" అనే పేరుతో నేను వెలువరిస్తున్న గ్రంథములో నా ఈ అభిప్రాయాలన్నీ పొందుపరచబడివున్నాయి. ఆయన ప్రసంగంలో పద పటాటోపమేమీలేదు. పాండిత్య ప్రకర్షలేదు, హావోక్తులు, విసురులులేవు. గుక్కతిప్పుకోకుండా సాగిన ప్రసంగం కాదది. కాని అది జీవనది ప్రవాహంలాంటిది. తెరోప్పొలల పాతంలో రాణి అనే పేరుతో వ్యవహరించబడే జలప్రవాహంలా హుందాగా, సాఫీగా, సౌమ్యంగా, ప్రయోజనాత్మకంగా సాగిపోయిందా ప్రసంగం. అదినత్య వాహిని, సత్యం, శివం, సుందరం అందులో గూడుకట్టుకున్నాయి.

ఆయన రచనలుకూడా సత్యవాహినులే. అందుకే అవి అత్యంత సుందరంగా వుంటూ మనస్సును ఇట్టే ఆకట్టుకొంటాయి. తన రచనలలో సౌందర్య పుష్టికోసం బుద్ధిపూర్వకముగా ఆయనెన్నడూ ప్రయత్నించలేదు. జవహర్‌లాల్ నెహ్రూ వలె అచేతనంగా సౌందర్య పుష్టి కూర్చడములో ఔన్నత్యాలను సాధించలేదు. "మనోనైర్మల్యమే నిజమైన సౌందర్యం" అన్నారు గాంధీజీ ఒకసారి. ఆయన మనోనైర్మల్యము, ఆయన సరళ శైలిలో ప్రతిబింబించింది.

గాంధీజీ కార్యవాది. సాహిత్యకారుడు కాదు. నిక్కచ్చిగా చెప్పాలంటే ఆయన ఒకే పుస్తకము వ్రాశారు. అదే "సత్యాన్వేషణ" అనే పేరుతో ప్రచురితమైన ఆయన ఆత్మకథ. 1920 వరకూ ఆయన జీవితకథ అందులోవుంది. ఆ తరువాత ఆయన స్వాతంత్ర్యోద్యమానికి తన జీవితాన్ని పూర్తిగా అంకితము చెయ్యడంతో అవి రాజకీయ రచనలే ఐనాయి.

యుద్ధధాయలవల్ల దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు అందుచేత మన ప్రణాళికలు అధికాహారోత్పత్తి సాధనకూ, దేశరక్షణకూ ఉపకరించాలని ఆర్థిక మంత్రి తమ ప్రారంభోపన్యాసంలో తెల్పారు.

ఈ సదస్సు రాష్ట్ర, జాతీయప్రణాళికలను రూపొందించటంలో అభివృద్ధి పట్టణ ప్రాంతాలకేకాక, గ్రామీణ ప్రాంతాలకు కూడా ఉపకరించేట్లు చూడాలని అన్నారు.

సదస్యులకు స్వాగతము తెలుపుతూ, నగర మేయరు శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి మన నగరాలు జాతీయ సంప్రదాయబద్ధతిన అభివృద్ధిఅయేట్లు ప్రణాళికలు జాగ్రత్తతీసుకోవాలన్నారు.

భూమి సేకరణలో వచ్చే ఇబ్బందులు, దిల్లింపవలసిన నష్టపరిహారము ఇత్యాదులు నగర నిర్మాణ పథకాలను అడ్డుకుంటున్నాయని అధ్యక్షోపన్యాసములో శ్రీ జె. కె. చౌదరి చెప్పారు.

ఈ సమస్యలను సదస్సు చర్చించి, దీనికి అన్ని రాష్ట్రాల అనుభవాన్ని జోడించి నిర్మాణాత్మక పథకాలను రూపొందించాలని అన్నారు.

తరువాత మునిసిపల్ శాఖామంత్రి శ్రీ వెంకటరామాచారియుడు నగర నిర్మాణ పథకాలకు చెందిన ప్రదర్శనను ప్రారంభించారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర హోంశాఖామంత్రి పంజాబు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాల గవర్నర్లు సదస్సుకు సందేశాలు పంపారు.

శ్రీ కె. పి. ఎస్. మీనన్

ఆఖరి క్షణమువరకూ గాంధీజీ ఏదో ఒకటి వ్రాస్తూనే వున్నారు. లేఖలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఒకటేమిటి ఇలాటివెన్నో ఆయన కలంనుంచి అనంతప్రవాహంలా వెలువడి భారతజాతిని ఉత్తేజపరిచాయి. ఉద్దీపింపచేశాయి. దక్షిణాఫ్రికాలో "భారత వాణి" అనేపత్రికను స్థాపించి దానికి సంపాదకత్వం వహించారు. అది తన జీవిత ప్రతిబింబంగా ఆయన చెప్పుకున్నారు. ఆ పత్రికలోపడినవ్యాసాలలోఎక్కడా అతిశయోక్తులే లేవని, నిజాభిప్రాయాలూ, భావాలూ మాత్రమే ప్రచురిత మయ్యేవని ఆయనే అన్నారు. భారతదేశములో "యువ భారతి" అనే పత్రికను స్థాపించి దానికి సంపాదకత్వం వహించారు. దానికే తరువాత "హరిజన్" అని నామకరణంచేశారు. ఆయన ఆత్మకు అది ప్రతిబింబంగా ఉండేది. ఆపత్రిక ద్వారా వారం వారం గాంధీవాణి ప్రజలకందేది.

ఆయన ఆత్మ ఎట్టిది? అసత్యాన్ని అన్యాయాన్ని సహించలేని ఆత్మ. దైవత్వం మూర్తీభవించిన ఆత్మ. అందుకే ఆయన మహాత్ముడు. కాని చిత్రమేమిటంటే మహాత్ముడనిపించుకోవడము ఆయనకు సుతరామూ ఇష్టంలేదు. "ఈబిరుదు నాకు అప్పుడప్పుడు బాధకలిగించేది" అన్నారాయన.

"మహాత్ముల కష్టాలు, మహాత్ములకే తెలుస్తాయి" అని ఒకసారాయన ఛలోక్తిగా అన్నారు.

గాంధీ మహాత్ముడు కళగా రచనా వ్యాసంగాన్ని కొనసాగించలేదు. ఆయన రచనలు భావ ప్రకటనా సాధనాలు మాత్రమే. ఆయన ఏమి చెప్పారన్నదే ప్రస్తుతం కాదు, ఎలా చెప్పారన్నది కాదు. శైలి కాదు ప్రధానం, విషయం. ఆయన ప్రధాన లక్ష్యమల్లా భారతావనికి స్వాతంత్ర్యాన్ని సమకూర్చి పెట్టడమే, స్వాతంత్ర్య మంటే ఆయన వుద్దేశ్యములో విదేశదాస్య శృంఖలాలను ఛేదించడమేకాదు, మన సమాజంలోని చెడు నంతనూ ప్రక్షాళనము చెయ్యాలని కూడా ఆయన ఉద్దేశించారు. అందుకే ఆయన రాజకీయ రచనలే కాక, అర్థికరంగము, నీతి నియమాలూ, మతం, తత్వశాస్త్రం ఈ మొదలైన అనేక అంశాలపై కూడా రచనలుసాగించారు. మానవ జీవితానికి సంబంధించిన ప్రతిఅంశాన్ని గురించీ ఆయన వ్రాశారు. కమ్యూనిజము, మతతత్వం, కుటీర పరిశ్రమలు, మద్యనిషేధం, స్త్రీ పురుష సంబంధాలు, చరఖా, కుటుంబ నియంత్రణ, భోజనపద్ధతులు-వీటిపై ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయాలుండేవి, వివిధానేక విషయాలపై ఆయన తన భావాలను ప్రకటిస్తూ, అనేక ప్రబోధాలు చేశారు. చెప్పవలసినది సుస్పష్టంగా, నిర్దిష్టముగా, చెప్పారు. ఈరెండు లక్షణాలూ ఆయన రచనలన్నింటిలోనూ ద్యోతకమౌతాయి.

బ్రిటిషు అధికారులకు గాంధీ మహాత్ముడు వ్రాసినలేఖలు ఆయన వైలక్షణ్యానికీ, ఔదార్యానికీ, హుందాతనానికీ, ఉదాత్తరకూమచ్చుతునకలు. ఉన్నదున్నట్లు చెప్పడానికి ఆయన ఎన్నడూ సంకోచించలేదు. ఒక్కొక్కప్పుడు చెప్పేది ఘాటుగానే చెప్పేవారు. 1943 లో ఆయన మూడు వారాల నిరాహార దీక్షకు పూనుకున్నప్పుడు చాలా మంది ఆయన మరణస్తారనే అనుకున్నారు. లార్డు లినులిత్‌గో గాంధీమహాత్ముని దహన సంస్కారాలకు ముందుగానే ఏర్పాటులుచేశారు కూడాను. రాజకీయ పరమైన ఒత్తిడితీసుకురావడమే గాంధీజీ నిరసన దీక్ష పరమలక్ష్యమని లార్డు లిన్‌లిత్‌గో వర్ణించడం గాంధీజీ కెంతోబాధకలిగించింది.

తన పదవీ కాలం పూర్తయి, లార్డులిన్‌లిత్‌గో భారతదేశం నుంచి స్వదేశానికి వెళ్ళేటప్పుడు గాంధీజీ ఆయనకొక లేఖ వ్రాశారు. "నాకు తెలిసిన బ్రిటిష్ ఉన్నతాధికారులలో మీవలె నన్నెవరూ బాధ పెట్టలేదు, ఒకప్పుడు మీమిత్రునిగా భావించిన నన్నుగురించి మీరు తప్పు అభిప్రాయాలుఏర్పరచుకున్నందుకు అసత్య ప్రవర్తనకు పాల్పడినందుకు నా కెంతో విచారంకలుగుతోంది. ఒక మహా జాతికి ప్రతినిధిగా వచ్చిన మీకు తప్పు చేశామనే గ్రహింపు వస్తుందనీ, భగవంతుడు మీకు స్థైర్యాన్ని ప్రసాదించగలడనీ నేను ఆశిస్తున్నాను." అని ఆ లేఖ సారాంశం.

నిజా యితీగావుండలేని వారంటే గాంధీజీకి ఒళ్లుమంట. రవీంద్రనాథ టాగూరు, గాంధీజీ మిత్రులే. పరస్పర గౌరవాభిమానాలున్నాయి. కాని అప్పుడప్పుడు వారిమధ్య భేదాభిప్రాయాలు వచ్చేవి. పరస్పరం అంగీకారం కుదరకపోయినా వారు ఉభయుల వాదనలూ ఉదాత్తమైన స్థాయిలో సాగేవి. సహాయ నిరాకరణఉద్యమంలో కవులు పాల్గొనవసరంలేదని టాగూరు అభిప్రాయము. దానికి గాంధీజీ ఇలా సమాధానమిచ్చారు. "మీ కవి లక్షణం మీరు పోనిచ్చుకోలేదు. ఊహా జగత్తులో విహరిస్తూ అనిర్వచనీయ ఆనందాన్ని పొందుచూ వుంటారు, సూర్యోదయవేళ ఆకాశంలోకి ఎగిరిపోయే పక్షులపై గేయాలు వ్రాస్తారు. వాటికేమి అవి పొట్ట నింపుకున్నాయి. గగన విహారాని కెగురుతున్నాయి. భారత ప్రజల మాటేమిటి? కడుపు నిండా తిండి లేదు. దారిద్ర్యంతో సతమతమౌతున్నారు. వారి నుద్ధరించ నక్కర లేదా? కబీరుగేయం వినిపిస్తే వారి ఆకలిదప్పులు తీరతాయా? దారిద్రంలో సతమతమౌతున్న భారత ప్రజానీకానికి కావలసింది ఒకేఒక గేయం. అది శరీరానికి శక్తినిచ్చేతిండి."

అనీస్థెటిస్టు డాక్టర్ల కొరత

మున్ముందు హెచ్చగలదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 28

మనదేశంలో నిపుణులగు అనీస్థెటిస్టుల కొరత కలదని జిల్లాకేంద్రములలోని ఆస్పత్రుల అభివృద్ధివరచే స్కీము వల్ల ఈ కొరత ఇంకా హెచ్చగలదని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ తెలిపారు. వీరు అనీస్థెటిస్టుల సంఘ 16వ వార్షిక సభలను ఇచ్చట ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిజిల్లా ఆస్పత్రిలో ఫిజిషియన్ సర్జన్ ఆబ్స్టెట్రిషియన్‌ల ఉద్యోగాల ఏర్పరచగలదని ఈఆస్పత్రులకు అనీస్థెటిస్టుల అవసరం పెరుగగలదన్నారు వీరు.

మైసూరు మంత్రిణి శ్రీమతి యశోధర రాజీనామా

మద్యనిషేధ నిబంధనలు సడలించుతున్నందుకు నిరసన

బెంగుళూరు, డిసెం 28

మైసూరు సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి యశోధరా దాసప్ప తన పదవికి రాజీనామా ఇస్తూ నేడు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు రాజీనామా లేఖ పంపింది. ఇంకా ఈ రాజీనామాను ముఖ్యమంత్రి ఆమోదించలేదు.

శ్రీమతి యశోధరాదాసప్ప కేంద్ర పరిశ్రమల మంత్రిగా పనిచేస్తూ చనిపోయిన శ్రీ హెచ్. సి. దాసప్ప సతీమణి.

మైసూరు రాష్ట్రంలోని మద్యనిషేధప్రాంతాల్లో ఆ నిబంధనల్ని సడలించడానికి మంత్రివర్గం నిర్ణయించిన కారణంగా ఈమె తన పదవికి రాజీనామా ఇస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో తాను రాజీకి వచ్చేది లేదని తాను జనవరి 1 నుండి పదవినుండి విరమిస్తున్నానని శ్రీమతి యశోధర నేడు వెల్లడించింది. ఈలోగా రాజీనామాను ఆమోదించాల్సిందిగా ఆమె ముఖ్యమంత్రిని ఒత్తిడి చేయగలదట

శ్రీమతి యశోధర తన రాజీనామాలేఖను డిసెంబరు 16 నే ముఖ్యమంత్రికి అందజేసింది. ఆనాడే మద్యనిషేధ నిబంధనలను సడలిస్తూ గెజెట్ ప్రచురణ జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి నగరంలో లేనందున ఆమె రాజీనామాపత్రాన్ని ఆయన 18వ తేదీన చూసిఉంటారు. అనంతరం శ్రీమతి దాసప్ప ఢిల్లీ వెళ్ళి ఉన్నందున ముఖ్యమంత్రిని కలువలేదు.

ఇప్పటివరకూ ముఖ్యమంత్రినుండి ఆమెకేమీ జవాబు రాలేదట.

కొలంబో హార్బరులో చైనా నావికుల తిష్ఠ

భారతదేశానికి రావడానికి భయం

కొలంబో, డిసెం 28

ప్రస్తుత కొలంబో హార్బరులో ఉన్న "సుదర్శనిహిల్" అను ఇంగ్లీషు నౌకలోగల చైనా నావికులు భారతదేశానికి ప్రయాణం చేయడానికి నిరాకరించారు. భారతదేశానికి వెళితే అక్కడ తమను ఇబ్బందులపాలు చేస్తారని వారు భయపడుతున్నారు అని సిలోన్ అబ్జర్వర్ పత్రిక నేడు వ్రాసింది.

ఈ నౌక గతరాత్రి కొలంబోనుండి బయలుదేరాల్సి ఉంది. కాని నావికులు నిరాకరించినందున ప్రయాణం సాగలేదు. నౌక అధికారి వారికెంత నచ్చజెప్పి హామీలిచ్చినా ప్రయోజనం లేకపోయింది. కాగా వారు దిగిపోయినట్లు ఆ పత్రిక వ్రాసింది.

ఈ సంఘటనపై విచారణ సాగుతున్నది.

క్రైస్తవ మిషనరీల నుద్దేశించి ఆయనిలా అన్నారు-క్రైస్తవ మతాన్నిగురించి ఆ సిద్ధాంతాలను గురించి ఉద్ధృతంగా ప్రచారం చెయ్యనక్కరలేదు. మత ప్రచారకులుగా మీరే వాటి నాచరించండి. గులాబిపువ్వు తన పరిమళం గొప్పదని చెప్పుకోదు. పరిమళాన్ని వెదజల్లుతుందంతే పరిమళమే మనల్ని ఆకర్షిస్తుంది అందుకే క్రైస్తవమత ధర్మాలను, నియమాలను తుచ తప్పకుండా పాటించండి. ప్రబోధం అక్కరలేకుండానే ప్రజలు ఆకర్షింపబడతారు."

"కావాలంటే నన్ను రెండు ముక్కలుగా కొయ్యి. భారత దేశాన్ని మాత్రం రెండు ముక్కలు చెయ్యకు."అని గాంధీజీ ఎంతో దీనముగా జిన్నాను ప్రాధేయపడ్డారు.

1929లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నెహ్రూ పేరును సిఫార్సు చేస్తూ గాంధీజీ ఇలాఅన్నారు: ధైర్య సాహసాలలో నెహ్రూను మించిన వారులేరు. దేశ ప్రేమ ఆయనలో కరుడు కట్టుకుంది. కొంత మంది ఆయనను దురుసుమనిషి అంటారు. ఒక్కొక్కప్పుడు అదికూడా అవసరమే కానచ్చు. సైనికుని ధైర్య సాహసాలు దురుసుతనంతో పాటు ఆయనకు రాజనీతి చతురత కూడా వుంది, ఆయన ఆదర్శవాదే. కాని తన భావాలను ఇతరులపై రుద్దక ఆచరణ సాధ్యమైనవాటినే అమలు జరప యత్నిస్తూ సర్దుబాటు చేసుకోగల ఉదార స్వభావం ఆయనది. స్ఫటికమంత నిర్మలమైన దాయన మనస్సు ఆయన నిజాయితీ నిరుపమమైనది. మహా యోధుడు."

రొడీషియాలో పెట్రోలు రేషనింగ్ అమలు

బ్రిటన్ పెట్రోలు పంపకూడదని నిశ్చయించిన ఫలితం

సాలిస్‌బరీ, డిసెం 28

పలుఆంక్షలకు గురైన రొడీషియా శ్వేత జాతీయుల తిరుగుబాటు ప్రభుత్వం పెట్రోలు, డీసెల్ ఆయిలు వాడకంమీద రేషనింగు విధించింది.

బ్రిటన్ డిశంబరు 17వ తేదీనుండి రొడీషియాకు ఈరెండు రకాల నూనెలనూ పంపటంలేదు. అందుచేత నూనె కొరత అధికమై రొడీషియా రేషనింగ్ ప్రవేశపెట్టింది.

నూనె సప్లయిలు నిలిచి పోవటం చేత, సుఖజీవితానికి అలవాటుపడిన 217000 శ్వేతజాతీయులూ ఇబ్బందులకు గురౌతారని పరిశీలకులు భావిస్తున్నారు.

వ్యాపారరీత్యా, అనిశి నూనెను తప్ప, మరెట్టి సరుకునూ డిశంబరు 29వ తేదీతర్వాత రొడీషియాకు పంపరాదని డచ్ ప్రభుత్వం నిశ్చయించింది.

డిశంబరు 16వ తేదీకి పూర్వము వరకూ సంతకాలయిన ఒప్పందాల మేరకు రొడీషియా ముడిపెట్రోలును దిగుమతి చేసుకుంటామని వీరన్నారు.

భువనగిరి మున్సిపల్ సమావేశంలో గలభా

కార్యదర్శి మార్పును కోరుతూ ఆరోపణల పత్రం

భువనగిరి, డిసెం 28

భువనగిరి పట్టణ మున్సిపల్ సమావేశం ఈనెల 14వ తేదీన జరిగింది. సమావేశంలో గత నెలలో జరుగుకు కౌన్సిలర్లు స్థానిక మున్సిపల్ చైర్మన్‌పైన 28 ఆరోపణలుచేస్తూ ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా పురపాలకసంఘ అధ్యక్షులకి నివేదించారు. అధ్యక్షుడు ప్రభుత్వానికిపంపక ఆఆరోపణల పత్రాన్ని తన దగ్గరేవుంచుకున్నందుకు జరుగుకు కౌన్సిలర్లు చాలా ఉద్రేకంగా వాదోపవాదాలు జరిపారు సమావేశంలో తిరిగి కార్యదర్శిపైన అనే ఆరోపణలుతెస్తూ ప్రభుత్వము వెంటనే చైర్మన్‌ను బదిలీ చేయవలెనని తీర్మానం చేశారు. ఈతీర్మానం మీద సంతకం చేసిన కౌన్సిలర్ల పేర్లు ఇవి: అబ్దుల్ రహమాన్ మిస్త్రీ, శ్రీ ముత్యం ప్రభాకరరావు, గులాబ్‌చందు, యాదగిరి, జె. అమ్మయ్య. ప్రస్తుత కౌన్సిల్లోగల 11 గురు కౌన్సిలర్లలో 8 గురు మాత్రమే కాంగ్రెసు సభ్యులు కలరు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్

డిసెంబరు 29న వాల్తేరు రాక

హైదరాబాదు, డిసెం 28

కేంద్ర సమాచార, రేడియో శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ఈ నెల 29 సాయంత్రం 4 గంటలకు విమానంలో విశాఖపట్టణం వెళ్ళి, 1966 జనవరి 2వ తేదీ వరకూ అక్కడ వుంటారు. ఈ నెల 30వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రజాశాఖ గోష్ఠిలో శ్రీ పట్టాభిరామన్ ప్రసంగిస్తారు డిసెంబరు 31న, విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియను శాఖాకు జాతీయ మండలి సమావేశంలో ప్రసంగిస్తారు 1966 జనవరి

హైదరాబాద్, వరంగల్
పిలుపు
మీ బాధల నివారణ కొరకు

పండిట్ దుర్గాదత్త శర్మ
వైద్య వాచస్పతి
ని

సంప్రదించండి:
గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణ వ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లోదడాళ్లు, బుర్రదర్శ, ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్రవ్యాధి, మొలలు మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.
హైదరాబాదు నందు జనవరి 1వ తేది సా॥ 7-30 నుండి 1-00 గం॥ మరియు 4-00 నుండి 7-00 గం॥ వరకు. జనవరి 2వ తేది: ఉ॥ 7-30 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి 7-00 వరకు శాన్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 85591)
వరంగల్ జనవరి 3వ తేది ఉ॥ 7-30 నుండి సా॥ 4-00గం॥ వరకు హోటల్ నటరాజ్ లాడ్జింగ్, లాడ్జింగ్, దారస్తా స్టేషన్‌రోడ్. (ఫోన్: 262)
పై సమయముల గమనించి వారి సలహా పొందండి.
నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు, విమానములో ప్రయాణం చేయుదురు.
KALPA PHARMACY,
Navratna Chowk,
Adarsh Nagar,
JULLUNDUR CITY,
(East Punjab)

జైజవాన్! జైకిసాన్!
రైతులకు శుభవార్త
Phone No: 75204



Reddy Engineering Works
రెడ్డి ఇంజనీరింగ్ వర్క్స్
(ప్రా:- S. గోపాల్ రెడ్డి)
మాన్యుఫాక్చరర్స్:
సునంద ఆయిల్ ఇంజన్ 5 HP మరియు సునంద చెర్కు క్రషర్లు 8566-A మహాత్మాగాంధీరోడ్డు. సికింద్రాబాద్-ఆం.ప్ర.
—PIONEER



హైదరాబాద్-ఎ

గురువారం డిసెంబర్ 31

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ 7-30 వి. సావిత్రీదేవి 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడవార్తలు.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 ఆం-వా, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 సుగం సంగీతం, 2-10 ఉ-వా, 2-20 వారాయణ్ రావ్ వ్యాస్.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడవార్తలు, 6-00 ఆం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయక విషయాలు (హయత్‌నగర్ పంచాయత్ సమితి రూపకం, 7-00 తె-వా, 7-15 దీక్ష, ధరలు, 7-30 హైదరాబాదు వి వళి, 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-45 వాద్యగోష్ఠి: విలయ విద్వాంసులు 9-55 టూపిక్‌ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాదు వి వళి, 10-30 ఆం-వా, 10-35 హైదరాబాదు వి వళి 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02మీ, (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వళి, 1-00 వి. సావిత్రీదేవి 1-30 హైదరాబాద్ ఎ వళి, 2-10 వి. సావిత్రీదేవి,

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వళి, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వళి, 7-30 సంగీతోత్సవం, 8-55 హైదరాబాద్ ఎ వళి, 9-15 ఫోకస్, 9-30 సంగీతోత్సవము 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)
వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00, తె-వా 7-15 ప్రాంతీయ 7-30 సంగీతశిక్షణ, 7-45 టి. కె. రంగాచారి 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 మొహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మొహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్ 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా,

ఐదో ఉక్కు కర్మాగారం విశాఖకే

రాష్ట్ర పరిశ్రమల ఆర్థిక శాఖల మంత్రి డా. చెన్నారెడ్డి ఆశాభావం

విజయవాడ, డిసెం 28

విశాఖపట్నములోనే అయిదవ ఉక్కుకర్మాగారం నెలకొల్పబడుతుందని తాను గట్టి ఆశాభావం కలిగి ఉన్నట్లు రాష్ట్రార్థిక పరిశ్రమల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి అన్నారు.

లయన్స్ క్లబ్ తృతీయ ప్రాంతీయ సమ్మేళనాన్ని డా॥ చెన్నారెడ్డి ప్రారంభిస్తూ కొన్ని పత్రికల్లో ఉక్కుకర్మాగారం విశాఖపట్నంలో ఏర్పాటు కాదనీ వాటిలో ప్రణాళికలో అది నిర్ధారింపబడదనీ వచ్చిన వార్తలు నిరాధారాలని ఖండించారు.

దేశములో ఇప్పుడేర్పడిన ఆహార కొరత పరిస్థితిదృష్ట్యా స్వయం సమృద్ధత సాధించే లక్ష్యంతో వ్యవసాయం పట్ల ప్రాధాన్యం చూపాలని డా॥ ఎం. చెన్నారెడ్డి కోరారు.

వాణిజ్య బ్యాంకింగ్ సంస్థలు వ్యవసాయ రంగంనిమిత్తము 0.8 శాతం మాత్రమే కేటాయించాయనీ వ్యవసాయదారులు ఉత్పత్తిని అరికంచేయాలంటే వారికి ఇతోధిక ప్రోత్సాహం కల్పించబడాలనీ ఆయన ప్రస్తావించారు.

వ్యవసాయ రంగములో పంజాబ్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని డా॥ చెన్నారెడ్డి అభినందించారు ఏడాది తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రు. 6 వందల స్థాయికి చేరిందనీ ఇందుకు కూడా కారణాలు అవసరమయిన ఋణాలు. ఫెర్టిలయిజర్లు, మేలురకం విత్తనాలు అందరికీ అందుబాటులోనడమనీ ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా అదనముగా రాగల ఆయకట్టుద్వారా తలసరి ఆదాయం మరింత పెరుగగలదని ఆయన ఆశించారు.

బొంబాయి సిక్కులచేరు 5101 విరాళం

ఏర్ మార్షల్ అర్జున్‌సింగ్‌కు సమర్పణ

బొంబాయి, డిసెం 28

బొంబాయిలోని సిక్కువర్గంవారు వైమానికుల సంక్షేమానికయి ఏర్ మార్షల్ అర్జున్‌సింగుకు ఈవేళ రు. 5101 ల చెక్కును సమర్పించారు

నగరంలోని అనేక సిక్కుసంస్థలు కలిసి ఏర్ మార్షల్ అర్జున్‌సింగుకు నేడు సన్మానం జరిపాయి-

ఇటీవలి పాకిస్తాను దండయాత్ర సందర్భంగా పంజాబ్ ప్రజలుచూపిన ధైర్యసాహసాలకు ఏర్ మార్షల్ అర్జున్‌సింగ్ తన ధన్యవాదాలు తెలియజేశారు-

పా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి బాలవిహార్ 6-00 ఆం-వా, 6-05 వాద్య బృందము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-30 సంగీతోత్సవము, 8-30 రేడియో న్యూస్‌రీల్. 8-45 వాద్య బృందం, 8-55 టూపిక్‌ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఫోకస్, 9-25 విరాము సంగీతము, 9-30 సంగీతోత్సవం, 11-55 ఆం-వా, 12-00 ప్రసార సమాప్తి.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు
ఫోన్ నెం. 42262

హైదరాబాదు, డిసెంబరు 28

మిర్చి పెద్దది	170	280	320
కందులు పె॥		76	80
కందులు చి॥		77	79
పెసళ్లు		90	92
మినుములు		76	80
శనగలు		130	140
ఉలవలు		62	65
నెల్లం		40	55
చింతపండు		150	270
ఉల్లిగడ్డ		23	32
తైదలు		6/	70
వర్షతిగోధుమలు		135	150
ఎర్రగోధుమలు		115	120
మక్కగోధుమలు		115	120
కుసుమలు		103	106
నువ్వులు		165	205
ఆముదాలు		105	110
పత్తిగింజలు		68	70
పెద్దకందిపప్పు		111	115
చిన్నకందిపప్పు		100	104
మినుపపప్పు		95	104
పెసరపప్పు		117	119
శిశనగపప్పు		100	112
ధనియాలు		180	215
ఎల్లిపాయ		45	54
పసుగోలా		100	138
పసుపు డి		100	114
వేరుశనగపప్పు		128	132
వేరుశనగకాయ		110	115
జీన్నీగోధుమలు		140	150

సుభాష్ సమస్యా పరిశీలనకు ఏర్పరచిన పార్లమెంటరీ కమిటీ

అధికారాన్ని గూర్చి కేంద్ర మంత్రివర్గం చర్చలు

కొత్తఢిల్లీ, డిసెం 28

పంజాబీసుబా ఏర్పాటు పరిశీలన నిమిత్తం, లోకసభ స్పీకర్ అధ్యక్షతన ఏర్పరచబడిన పార్లమెంటరీ కమిటీ హోదానుగూర్చి మంత్రివర్గ సమావేశములో చర్చించబడినట్లు తెలియవచ్చింది.

ఈ సమస్యా పరిశీలనకు నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘ సభ్యులయిన శ్రీయుతులు నందా, చ్యవన్, మహావీర్ త్యాగీలుకూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఉపసంఘములో మరొక సభ్యులాలు, శ్రీమతి ఇందిరా గాంధీ సమావేశానికి హాజరు కాలేదు

కాంగ్రెసు వర్కింగు కమిటీ చర్చించిన విషయం కూడా మంత్రి మండలిలో చర్చకు వచ్చింది. పంజాబీ సుబా విషయములో మంత్రివర్గం అనుసరించదలచిన విధానాన్ని ముందుగా కార్యవర్గంతో సంప్రదించి ప్రకటించితే బాగుండేదని శ్రీ మొరార్జీ దేశాయి ఈమధ్య జరిగిన కార్యవర్గ సమావేశములో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గానికి తాము నివేదించినట్లు, పార్లమెంటులో తాము చేసిన ప్రకటనను పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఆమోదించినట్లు హోం మంత్రి శ్రీ నందా చెప్పారని తెలియవచ్చింది.

డిసెంబరు 5వ తేదిన రాజ్యసభలో చేసిన ప్రకటనలో పార్లమెంటరీ ఉపసంఘం సలహా సంఘంగా మాత్రమే పరిగణిస్తామని ఈ ఉపసంఘము మూడవపై నిర్ణయం తీసికోగల అధికారం మంత్రివర్గానికే ఉంటుందనీ శ్రీనందా వివరించారు.

రాజ్యసభలో శ్రీ నందా చేసిన ప్రకటనలో తిరిగి రాష్ట్రాల పునర్విభజన జరిపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు.

అమెరికాఅధికారులతో జాంబియా ప్రతినిధి వర్గం చర్చలు

వాషింగ్టన్, డిసెం 28

రొడీషియాపట్లఅనుసరిస్తున్నవస్తు వాణిజ్య ఆంక్షలు ఫలితాలనీయ జాలవిలో ఆదనపు చర్యలను గురించి అమెరికా ఆలోచిస్తుందని అమెరికా స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్ నిన్న జాంబియా ప్రతినిధివర్గంతో సంగిస్తూఅన్నాడు-

జాంబియా విదేశాంగమంత్రి సిమానుబాప్వాప్వే జాంబియా గమలాభాగా మంత్రి గ్రీబులాయి నిన్న రస్కుతో మంతనాలు జరిపినా అనంతరం నేడు ప్రకటన వెల్లడించింది. వీరు గతవారము ఇక్కడికి వచ్చారు.

అమెరికా అసిస్టెంటు ఆర్థికమంత్రి థామస్ మాన్‌ను కూడా వీరు కలిశారు-

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు

సిబ్బంది సాంస్కృతిక సంఘం

హైదరాబాద్, డిసెం 28

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బంది సాంస్కృతిక సంఘం వారు 1966 సంవత్సరానికి తుకింద పేర్కొన్న వారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొన్నారు-

శ్రీ వై. వెంకటేశ్వరరావు, రిజిస్ట్రారు అధ్యక్షుడు (ఎస్టుఅఫిషియో) శ్రీ యం. నాగభూషణరావు సబ్ అసిస్టెంటు రిజిస్ట్రారు ఉపాధ్యక్షుడు, శ్రీ వై. వెంకటేశ్వర్లు కార్యదర్శి శ్రీ యం. యల్-యస్-రెడ్డి నాట్య సంగీతములకు సంయుక్త కార్యదర్శి శ్రీ కె-యస్, శివరావు సాంస్కృతిక కళా కార్యక్రమాల సంయుక్త కార్యదర్శి, శ్రీ యం-ఎ-సభానియల్ ఆటలకు సంయుక్త కార్యదర్శి; శ్రీ వి-బాలరంగయ్య కోశాధికారి; కార్యనిర్వాహక సంఘసభ్యులు:- కుమారి వి- శ్రీదేవమ్మ, సర్వశ్రీ టి-యస్-ఈశ్వరయ్య, షేక్ ఖాసిమ్, టి-వెంకటరావు. వి. ఈశ్వరప్ప, యస్-చిరంజన్ రాజ్, వి- లక్ష్మీనారాయణ్, యస్. రామారావు-

మోటారుపడవ మునిగి 16మంది మృతి

విమా (పెరూ), డిసెం 28

ఇక్కడ ఉకయాలీ అనువదిని దాటుతున్న ఒక పడవ తలక్రిందులైన ప్రమాదంలో 22మంది చనిపోయారు వీరిలో 16మంది పిల్లలుకూడా ఉన్నారు. ఈ మోటారు పడవలో 60మంది ప్రయాణం చేస్తుండగా ఈప్రమాదం జరిగింది.



చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి అధ్యయనోత్సవం

హైదరాబాదు, డిసెం 28

విశ్వావసునామ సంవత్సర పుష్యశుద్ధ 11 సోమవారము ఇనవరి 3వ తేదీ మొదలు పుష్యశుద్ధ 15 శుక్రవారము 7వ తేది వరకు అధ్యయన ఉత్సవం రాత్రి సేవలు జరుగుతాయి. పుష్యశుద్ధ 11 సోమవారం ఉదయం గం. 5 విశ్వరూప దర్శనం-ద్వారా దర్శనం జరుగును

పుష్యశుద్ధ 15 శుక్రవారం ది. 7వ తేదీరాత్రి గం. 10 కు పరమ పద ఉత్సవం జరుగును. భక్తులు దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించగలరు-

బొంబాయిలో ఇంధనీలాల చోరీ

పోలీసులచే ముగ్గురి అరెస్టు, సొమ్ము పట్టుబడి

బొంబాయి, డిసెం 28

బొంబాయి పోలీసులు దొంగిలించబడిన ఇంధనీలాల ప్యాకెట్ నొకదానిని తిరిగి పట్టుకోగలిగారు. ఆ ఇంధనీలాల విలువ 25వేల రూపాయలుంటుంది.

ఒక వ్యాపారస్తుడు బస్సులో ప్రయాణం చేస్తుండగా నిన్న ఈచోరీ జరిగింది. చోరీ జరిగిన 7 గంటల్లోనే ఆ ఇంధనీలాలు పోలీసులకు దొరికాయి.

ఈసందర్భంగా ముగ్గురిని అరెస్టు చేశారు. వీరు జేబుదొంగల ముఠాకు అండగా ఉంటున్నారని అనుమానించబడుతున్నది. ఇటీవలనే వీరు కలకత్తా నుండి బొంబాయి వచ్చారట.

పాత్రల తయారీకి లోహపు అమ్మకాలు

పరిమితుల విధింపువల్ల పారిశ్రామికులలోనిరుద్యోగవ్యాప్తి

హైదరాబాదు, డిసెం 28

రాగి, ఇత్తడిపాత్రల ఉత్పత్తిదార్ల పారిశ్రామిక సహకార సంఘ సభ్యులూ, ఈ వృత్తిలోవున్న పలువురు పారిశ్రామికులూ నిన్న హైదరాబాదులోని మహాకాళి దేవాలయవీధులలో ధర్నాజరిపి 26వ తేదిన సమావేశమయినారు. పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వై. యస్. రావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశకర్త శ్రీ యస్. అనంతాచారి సమావేశం జరుపుటలోని ఉద్దేశ్యాన్ని వివరించారు పాత్రల తయారీకి లోహాలను సప్లయి చేయకూడదని ప్రభుత్వం ఉత్తరువు చేసినదనీ, ఇందువల్ల జంటనగరాలలో ఇత్తడి, రాగి రేకుల అమ్మకము ఆగిపోయినదనీ, ఇదువల్ల ఈ వృత్తిలోనున్న నగర పారిశ్రామికులు 800 మంది, తెలంగాణ ప్రాంతంలోని 2000మంది జీవనోపాధిని కోల్పోయారనీ వీరు వివరించారు.

ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసికోనక పోయిన ఈ వృత్తి మీద బ్రతుకుతున్న 8000మంది క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుందని అధ్యక్షులు శ్రీ రావు అన్నారు. పారిశ్రామిక కోర్కెలుసాధింపునకు కార్యాచరణ సంఘం తీసికొనే చర్యలను పారిశ్రామికులంతా బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామికులను తీవ్రక్లిష్టపరిస్థితుల నుండి ఉద్ధరించుటకు దిగువ చర్యలను ప్రభుత్వం తీసికోవాలని సమావేశము తీర్మానించింది.

లోహాన్ని పాత్రల పరిశ్రమకు కేటాయించాలి. ఇంతకు పూర్వంవలె పూర్తిగా కాకపోయినా, పాక్షిక పరిమాణంలోనైనా ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఒకవేళ ప్రభుత్వానికి తుపనిచేయ వీలులేకపోతే, నిపుణులైన పనివారికి ఇతర పరిశ్రమలలో ఉపాధి కల్పించాలి. లేదా వీరు పనిచేయగల మరొక లోహాన్నిస్పించాలి. 45 సంవత్సరాల వయస్సు మించినవారికి ప్రభుత్వం 8000 రూ. లు అప్పు ఇచ్చి, మరొక వృత్తిలో ప్రవేశించటానికి ప్రభుత్వం సాయంచేయాలని కోరారు.

ప్రభుత్వం అమలు జరుపుతున్న పలు సాంఘిక సంక్షేమ పథకాలకింద, తమ కేదైనా ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇతోధిక ధాన్య సేకరణ:

పి.యల్.480 టైటిల్-2 క్రింద అమెరికాధాన్యాల దిగుమతి

భారత ప్రభుత్వ అభ్యర్థన అంగీకరించబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

కొత్తఢిల్లీ, డిసెం 28

మామూలుగావస్తున్న దానికన్నా అధిక ధాన్యాన్ని పి. యల్. 480, టైటిల్ 2 క్రింద పంపుమని భారత ప్రభుత్వం అమెరికాను కోరినదనీ, అమెరికా అందుకు ఒప్పుకొన్నదనీ, ధాన్యాన్ని భారతదేశానికి చేరవేయుటకు అయ్యేఖర్చును భరించుటకు అమెరికా అంగీకరించినదనీ భారత ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

పి.యల్. 480, టైటిల్-2 క్రింద పంపేధాన్యాని కరువు సహాయ కార్యక్రమంగా అమెరికా పరిగణిస్తుంది.

ఖారీఫ్ పంట ఈ సంవత్సరము పది మిలియన్ టన్నులు తగ్గుతుందనీ రాబోయేపంట ఎంతతగ్గేది ఇంకా అంచనా చేయలేదనీ తాము అమెరికా వాయులకు చెప్పినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రాబీ పంట ఈ సంవత్సరం 40-50 లక్షల టన్నులు తగ్గవచ్చని అభిజ్ఞులు అంచనా వేస్తున్నారు. భారత దేశానికి ప్రతిసంవత్సరం సగటున 6.7మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు కావాలి. అమెరికా ఈ సంవత్సరం అదనముగా ఇస్తున్న ఎనిమిది మిలియన్ టన్నుల ధాన్యం పి.యల్. 480 టైటిల్-2 క్రింద ఇస్తున్నట్లు పరిగణించవలసి వుంటుంది.

ధాన్యపు రవాణాఖర్చులు చెల్లించవలెనంటే, విదేశీ మారకపు ఇబ్బంది భారత ప్రభుత్వానికి అడ్డు వస్తుందని తాము అమెరికా అధ్యక్షునకు చెప్పామనీ, అందుచేత ఈ విషయంలో తాను చేయగలిగినంత అమెరికా చేస్తుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కాకేకాక, అధికపంటలు పండించే దేశాలు భారతదేశానికి సాయపడాలని అధ్యక్షులు జాన్సన్ భావిస్తున్నారనీ, ఇట్టి దేశాలు తప్పక సాయపడతాయని వారువిశ్వసిస్తున్నారని కూడా ఆహార మంత్రి చెప్పారు.

భారతదేశంకూడా కొన్ని దేశాలకు ఇట్టివిజ్ఞప్తిని చేసినట్లు చెప్పి, ఆదేశాల పేర్లు చెప్పటానికి మాత్రం మంత్రి నిరాకరించారు.

అమెరికాలో తాము జరిపిన సంప్రదింపులు "చాలావరకూ" సంతృప్తి నిచ్చాయన్నారు.

రానున్నకాలంలో కూడా భారత ఆహార కొరత నివారణకు అమెరికా తప్పక సహాయం చేయగలదన్న విశ్వాసం తమకు కలిగినదని చెప్పారు.

అమెరికా అప్పుఇచ్చిన సొమ్ముతో కొన్ని ఎరువుల పంపిణీ విషయములో అమెరికాకొన్ని షరతులు పెట్టినమాట వాస్తవంకాదన్నారు.

తమ సంప్రదింపుల సమయములో భారతదేశానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని గూర్చికూడా చర్చించామని చెప్పి, వివరాలను వెల్లడించుటకు మంత్రి నిరాకరించారు.

గురుగోవింద సింగ్ భౌతికావశేషాలు

గురువారంనాడుబొంబాయిలో ప్రజాదర్శనానికి ఏర్పాటు

బొంబాయి, డిసెం 28

ఈ నెలలోనే లండన్ నుండి మన దేశానికి తెప్పించబడుతున్న గురుగోవిందసింగ్ భౌతికావశేషాలను రేపు గురువారంనాడు శాంతాక్రజ్ విమానాశ్రయములో రెండుగంటల పాటు ప్రజాదర్శనానికి ఉంచుతారు అనంతరం ఆ అవశేషాల్ని విమానంలో అమృత్‌సర్‌కు పంపిస్తారు.

ఏర్ మార్షల్ అర్జున్ సింగ్ ఇక్కడ శ్రీ గురుసింగ్ సభవారు జరిపిన సన్మాన సభలో ఈ విషయం వెల్లడించబడింది.

నేటి రాత్రి
చిత్రాలయాస్ శ్రీధర్ వారి:
దిల్-ఏక్-మందిర్
(కొత్త కాపీ)
ఆషా టాకీస్
పాలిటిండ హైదరాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-30

8వ సంయుక్త వారం
శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:
శ్రీ సింహాచల క్షేత్ర మహిమ (తెలుగు)
(వరాహనరసింహ స్వామి మాహాత్మ్యం)
రీగల్-హైదరాబాద్
ఆటలు: 6-00, 9-30
రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడే చూడండి:
దీపక్ సెలెక్టు
హైదరాబాద్ బొల్లారం
ఆటలు: 2-45, 6-00, 9-30

కా॥ ఎస్. టి. రామారావు, దేవిక, కాంతారావు, రంగారావు.

ఆనంద్ గౌరి ఫిల్మ్స్ సమర్పించు పద్మిని పిక్చర్స్:
కథానాయకుడు కథ
(ఈస్టుమన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు
సంగీతం: కోదండపాణి
కా॥ యం. జి. రామచంద్రన్, నంది యార్, అంధాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.
అశోక్ అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్
-పూర్ణా రిలీజ్

4వ సంయుక్త వారం
అసమాన హత్యాసేరంతో నిండిన గాథా చిత్రం
ఎన్. ఎన్. సిప్పీ వారి:
గుమ్నామ్
(ఈస్టుమన్ కలర్)
(వయోజనులకు మాత్రమే)

కా॥ నందా, మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, మదన్‌పురి, హెలెన్.
దర్శకత్వం: రాజానవాతే
సంగీతం: శంకర్ జైకిషన్
నౌరంగ్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 9-30, 6-30, 9-30
రీగల్ రమేష్
బోరంగాబాద్ విశాఖపట్నం
- విజయ రిలీజ్

4వ సంయుక్త వారం
స్వాతంత్ర్య పరిపోషణలో నిమగ్నులైన భారత సైనికుల గాథా చిత్రం
చేతన్ ఆనంద్ వారి:
హకీకత్
(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

కా॥ బాల్‌రాజ్ సహోని, ధర్మేంద్ర, జయంత్, విజయ్‌ఆనంద్, చాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.
దర్శకత్వం: చేతన్ ఆనంద్
సంగీతం: మదన్ మోహన్
రాయల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజు 3ఆటలు: 2-45, 6-00, 9-30

8వ ఆఖరి వారం
అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:
* సతీ సక్కుబాయి *
కా॥ అంజలీదేవి, రంగారావు, కాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి.
సాగర్-హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
31-12-66 నుండి: రాహత్‌మహల్-ముషీరాబాద్

16వ సంయుక్త వారం
ప్రసాద్ ప్రొడక్షన్స్:
* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)
దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్
కా॥ నూతన నటుడు కె. వి. వాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి.
తాజ్‌మహల్- మల్లేపల్లి
ఆటలు: 6-00, 9-30
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

సెంట్రల్ రైల్వే

దిగువ సుదాహరించిన పనికి 6-1-1966 మధ్యాహ్నం 13-00 గం వరకు వర్సంటేజ్ పద్ధతులలో నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు	పనియొక్క అంచనా విలువ	సెక్యూరిటీ ధరావతు డిపాజిట్	మొత్తం పూర్తిచేయ వలసిన పైకం	డిపాజిట్	వలసిన గడువు
		చెల్లించవలసిన డిపాజిట్			
బాంబేడ్: స్టేషన్ బిల్డింగ్ కాగుచేయుట ఫర్నిచర్ సప్లయి.	20 000/-	100/-	400/-	500/-	ఒక నెల

ఇతర వివరములు, టెండర్ ఫారములు ఖరీదు రు 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యుటివ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే

దిగువ సుదాహరించిన పనికి 11-1-66 మధ్యాహ్నం 13-0 గం. వరకు వర్సంటేజ్ పద్ధతులలో నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క అంచనా విలువ	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	మొత్తం పూర్తిచేయ డిపాజిట్ పైకం	వలసిన గడువు
		చెల్లించవలసిన డిపాజిట్			
నెల్లంపల్లి: సి అండ్ డబ్ల్యు. సౌకర్యముల నిర్మాణము. నిక్‌లైన్ పైపర్ టవర్ టాక్స్ ఆఫీసు, హైస్టు మరియు లెట్రిన్ బ్లాక్‌తో 7 టన్నుల గ్యాంట్రి.	51,000/-	255/-	1,020/-	1 275/-	6 నెలలు

ఇతర వివరములు, టెండర్ ఫారముల ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే - విద్యుత్ శాఖ

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనికి డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు 15-1-66 మధ్యాహ్నం 1-00 గం. వరకు స్వీకరించి అదేరోజు సా॥ 3-00 గం. తెరువబడును.

వరుస సంఖ్య	వివరములు	టెండర్ నెం.	ధరావతు పైకం
I.	లాలాగూడలో ఆర్. డి. టైప్ I మల్టీ స్టోరిడ్ క్వార్టర్స్, 32 యూనిట్లు ఒక బ్లాక్, ఆర్. డి. టైప్ II మల్టీ స్టోరిడ్ క్వార్టర్స్ సికింద్రాబాద్‌లో ఆర్. డి. టైప్ III మల్టీ స్టోరిడ్ క్వార్టర్స్ పరిధి 8 యూనిట్లు రెండు బ్లాకులు మరియు క్యాన్ అండ్ పే ఆఫీసు గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులకు విద్యుతీకరణ.	SC.L.T2/SQ/65	రు. 680/-
II.	సికింద్రాబాద్, సార్తు లాలాగూడలో ఆర్. డి. టైప్ II 167 యూనిట్లు మరియు ఆర్. డి. టైప్ IIకు సమాన మైన మోడల్ ఎస్.ఎస్.ఆర్ టైప్ క్వార్టర్లు అండ్ ఆర్. డి. టైప్ III 17 యూనిట్లు మరియు ఆర్. డి. టైప్ IIIకి సమానమైన మిక్సు టైప్ క్వార్టర్లకు విద్యుతీకరణ.	SC.L.T3/SQ/65	రు. 1158/-

టెండర్ డాక్యుమెంట్లు పరికి రు. 5/- (పోస్టల్ ఛార్జీలతో సహా) నగదు లేదా మణియార్డర్ల ద్వారా (వాపసు యివ్వబడని) చెల్లించి: డివిజనల్ సూపరింటెండెంట్, (విద్యుత్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి 14-1-66 మధ్యాహ్నం 1-00 గం. వరకు లభించును.

31-12-65 నుండి

రీగల్ హైదరాబాద్

రాజేశ్వర్ సికింద్రాబాద్

వీనస్ జనరేయ పిక్చర్స్...

శివరాత్రిమహోత్సవం

మహోత్తర భక్తిరసగాథ...

నిర్మాత: సుంకరసత్తిరాజు

ఆటలు: 2-30, 6-00; 9-30

నేడే సా॥ 2-30 కు గొప్ప విడుదల

కమల్ టాకీస్- హైదరాబాద్

భానుమతి గగుర్పాటు కలిగించే స్వీయ నాభినయం

ఎస్. టి. రామారావు- ఉత్తేజపరచే ప్రణయరసపాత్రధారి

రేలంగి - కడుపుబ్బ నవ్వించే హాస్యచక్రవర్తి

ఆర్. నాగేశ్వరరావు- ధైర్యసాహసాల పదర్శించే మేటినటుడు

ఎస్. వి. రంగారావు - పేరెన్నికగన్న మేటినటుడు.

శ్రవణపేయమైన పాటలు గగుర్పాటు గొల్పే శక్తియుక్తాలుగల చిత్రం

భరణి వారి "చండీరాణి" (తెలుగు)

కాంప్లిమెంటరీలు చెల్లవు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఉదయ్ రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy M. A. for the Golkonda Publications Ltd. Golkonda Printing Press Hyderabad

ఐ. ఎన్. టి. యు. సి. నూతనాధ్యక్షుడుగా శ్రీ వి. వి. దావిడ్ ఎన్నిక

ప్రధాన కార్యదర్శిగా తిరిగి శ్రీ రామానుజం

భిలై, డిసెం 29

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 16 వ వార్షిక సమావేశం నిన్న ఇచ్చట సమాప్తమైంది. ఈ సందర్భంలో రాబోవు సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. సమావేశం సమాప్తమగునంతలో క్రొత్త కార్యవర్గం ఒకమారు కొద్దిశాలం సమావేశం జరిపింది కూడా.

ఐ ఎన్.టి.యు.సి. నూతనాధ్యక్షుడుగా శ్రీ వి. వి. దావిడ్ ఎన్నుకోబడ్డారు దేశంలోని లక్షలాది కార్మికుల కోరికలను నెరవేర్చు దృష్ట్యా ఐ ఎన్. టి.యు.సి గాంధి ఆశయాలకు అనుగుణమైన ఒక వాస్తవిక కార్యక్రమాన్ని పర్యాటు చేయనున్నదని నూతనాధ్యక్షుడు శ్రీ దావిడ్ తెలియజేశారు.

శ్రీ దావిడ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పల్లికరంగంపై ప్రత్యేక దృష్టితో ఐ.యన్.టి.యు.సి. కార్యక్రమాలను విస్తృతము చేయవలసిన అవసరం ఇప్పుడు ఏర్పడి దని అన్నారు. ఇంతవరకు ఐ.యన్.టి.యు.సి. తన కార్యక్రమాన్ని సమగ్రము చేసికొనుటలో నిమగ్నమై ఉందనీ, ప్రస్తుతము పరిశ్రమలు త్వరితంగా విస్తృతంచెందుకున్నందున, అందులో పల్లికు రంగం చాలా ముందడుగు వేస్తున్నందున కార్మికులందరి బాగోగులను రక్షించుటకు దేశంలో ప్రధాన ట్రేడు యూనియను సంస్థగా ఉన్న ఐ.యన్ టి. యు సి. సహకారములకు కార్మిక లోకం ఎదురు చూస్తున్నదని ఆయన ప్రస్తావించారు.

కార్మికులు వారి వారి బాధ్యతలను గుర్తెరిగి తమ విధ్యుక్త ధర్మాలను సక్రమంగా నెరవేర్చుటయందు, వారి హక్కులకొరకు సరియైన సర్దుబాటు పరిస్థితులకొరకు కొట్లాడుటకు వారికి తగు శిక్షణ ఇచ్చుటకు ఒక శిక్షణా కార్యక్రమం ఐ.యన్ టి యు సి. ఏర్పాటు చేయదలచినట్లు కూడా శ్రీ దావిడ్ అన్నారు.

ఈ శిక్షణలో పల్లికు రంగములో పని చేయు కార్మికులకు ప్రాధాన్యము ఇవ్వబడునని, వీరు ప్రపథమంగా వ్యవసాయ రంగానికి కూడా వారి కార్యక్రమాన్ని విస్తృతంచేసి వ్యవసాయ కార్మికులకు సహకరించటమే కాక, అధికాశాలో తృప్తికయి వారిని ప్రోత్సహించ దలచారనికూడా శ్రీ దావిడ్ అన్నారు.

పర్యిస్తుతము ఉద్యోగాలలో నుండి కార్మికులను తగ్గించుట, కొన్ని సంస్థలు మూసివేయడం మొదలగు క్రొత్త సమస్యల మూలముగా కార్మికులు తీవ్ర నిరుద్యోగ స్థితిని ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను విచారించుటకు కేంద్ర ప్రభుత్వం ఒక అంతర్ మంత్రిత్వ సంఘాన్ని ఏర్పాటుచేసిందని ఐ, ఎన్-టి. యు. సి. ఈ సంఘానికి తమ సూచన లన్నిటినీ అందజేసిందనీ నూతనాధ్యక్షుడు తెలిపారు.

ఐ. యన్. టి. యు. సి కి ప్రధాన కార్యదర్శి తిరిగి శ్రీ టి. రామానుజం ఎన్నుకోబడ్డారు.

ఐ.యన్.టి.యు.సి. సర్వసభ్య సమావేశంలో 5 గురు ఉపాధ్యక్షులను ఎన్నుకొన్నారు. వారి పేర్లు:- శ్రీ జాతీయాధ్ పాండే (యు.పి); డాక్టరు శ్రీమతి మైత్రేయీలోస్ (పశ్చిమ బెంగాల్); శ్రీ మైకెల్ జాన్ (బీహార్); శ్రీ ఆబిద్ అలి (మహారాష్ట్ర); శ్రీ యన్. హెచ్. షేక్ (గుజరాత్).

ముప్పైమంగురు సభ్యులతో కార్యనిర్వాహక సంఘానికి ఎన్నుకోబడ్డ ఇతర సభ్యులు వీరు:

సర్వశ్రీ ఎ. యన్. బచ్ (కోశాధిపతి, గుజరాత్); ఎ. పి. శర్మ (అర్గనైజింగ్ సెక్రటరీ, బెంగాల్); జి సంజీవ రెడ్డి (అర్గనైజింగ్ సెక్రటరీ, (ఆంధ్ర); యన్. ఎ. భట్ (అసిస్టెంటు కార్యదర్శి, ఢిల్లీ); డాక్టరు జి. యన్. మేలోత్రా (ఆంధ్ర); డి. యన్. లోహార్, జగన్నాధసింహ్ (అస్సామ్; కాలి ముఖర్జీ, దయారాం బేరీ, విష్ణుబెనర్జీ, గోపేశ్వర్ (పశ్చిమబెంగాల్); కాంతి మెహతి, ఆర్. యన్. శర్మ, వి. జి. గోహిల్, (బీహార్); ఛాందభాయ్ దేశాయి, యన్. ఆర్. వాసవద, (గుజరాత్) పి. యం. స్టీఫన్ (కేరళ); వి. ఆర్. జోషి గ్, శ్రీయన్. యస్. దేశపాండే, కె. హెచ్. కులకర్ని (మహారాష్ట్ర); భగవత్ దయాల్ శర్మ (పంజాబ్) దుర్గావత్ (రాజస్థాన్) యం. యస్. రామచంద్రన్, టి. వి అనందన్ (తమిళనాడు); కె. సి. దీక్షిత్ (యు పి.); హేమంత దేశ్ముఖు (మధ్యప్రదేశ్).

నేషనల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్. బి. గిరి

సికింద్రాబాదు, డిసెం 28

సెంట్రల్ రైల్వే జాతీయ రైల్వే మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడుగా ప్రముఖ ట్రేడ్ యూనియన్ కార్యకర్త శ్రీ ఎస్.బి. గిరి ఎన్నుకోబడ్డారు

తిరువూరులో మద్యనిషేధ ప్రచారం

మంత్రి శ్రీ అప్పారావు ప్రబోధం

విజయవాడ, డిసెం 28

కావుసారా, మద్యపానం అరికట్టే పని అంతా కేవలము పోలీసుల మీద వదలి పెట్టిందానికంటే రాజకీయాలకు దూరముగా ఉండే సమర్థవంతముగా పనిచేసే నిర్మాణ కార్యక్రమ సంస్థలకుకూడా ఈ కార్యక్రమాలు నిర్వహించటానికి నిర్మాణాత్మకమైన ప్రోత్సాహాన్ని కలుగజేస్తే మద్యపాన నిషేధానికి అనువైన ప్రజాభిప్రాయం సమీకరింపబడుతుందనే అభిప్రాయము తనకు కలుగుచున్నదని నిన్న తిరువూరులో జరిగిన మద్యపాన నిషేధ ప్రచార బహిరంగసభలో మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ ఎం.ఆర్. అప్పారావుగారు తమ ఉపన్యాసములో చెప్పారు.

తగిన ప్రచార ప్రబోధాలు లేని కారణమువల్లనే ఇటీవల మనకూ, పాకిస్తాన్‌కు జరిగిన పోరాటములో కాశ్మీరు విషయములో మన దేశము గురించి ప్రపంచ దేశాలకు సర్యైన అవగాహన కలుగలేదు. ఇప్పుడు మన ప్రధాన మంత్రి ప్రపంచ దేశాలకు తమ దూతలను, అనుచరులను పంపించి యిదార్థ విషయములు ప్రచారము చేయించుటవల్లనే యీనాడు కాశ్మీరు విషయములో అదిలో కంటే ప్రపంచ దేశాల అభిప్రాయము మనకు అనుకూలముగా దిన దినము మారుతున్నదనుటలో రెండు అభిప్రాయాలకూ తావు లేదు

ఇదే విధముగా మద్యనిషేధానికి కూడా కారుడువల్ల వచ్చే అనర్థాల గురించి ప్రజలలో తగిన ప్రచారం, ప్రబోధము అవసరమని శ్రీ అప్పారావు అన్నాడు. ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘము తరపున ప్రభుత్వ సహకారముతో ఏర్పాటు చేయబడిన తిరువూరు తాలూకా నిషాబందీ కేంద్ర అధ్వర్యమున హైస్కూలు ఆవరణలో జరిగిన యీ మహాసభకు స్థానిక కావన సభ్యులు సర్దార్ పేట కాపయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ కాపయ్యగారు తమ అధ్యక్షోపన్యాసములో మద్యపాన నిషేధావశ్యకతను గురించి, పాకిస్తాన్ యుద్ధములో భారత సైనికులు గావించిన వీరపరాక్రమాలు గురించి ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఊటుకూరి నరసింహారావు తిరువూరు సమితి అధ్యక్షులు శ్రీ కొల్లి పావన వీరరాఘవరావుకూడా అస్పృశ్యతా నివారణ మద్యపాన నిషేధ ప్రచారావశ్యకతలను గురించి ఉపన్యసించారు.

బహిరంగసభ అనంతరం కుమారి అల్లాడ సీతాదేవి గారిచే కర్నాటక సంగీత పాటకచేరి విజయవాడ వాస్తవ్యులు శ్రీ కె. వి. సుబ్బారావుకుచేల ఏకపాత్రాభినయము నరసరుయీ అర్జున్ థియేటర్సు తిరువూరు వారిచే "కొత్తన్న కాపురం" సాంఘిక నాటిక ప్రదర్శించబడినవి. శ్రీ షేక్ సయ్యద్ అండ్ పార్టీచే "పైనాకగా" అనే బుర్రకథ చెప్పబడింది.

డా॥ మారేపల్లి సుబ్బారావు ధన్యవాదములు సమర్పించారు.

ప్రజల్లో సుదృఢత, ఆత్మవిశ్వాసం

కష్టాలవల్ల అధికం కావాలని శ్రీ ఓ. పుల్లారెడ్డి అభిభాషణ

విజయవాడ, డిసెం 28

ఈనాడు జాతిని ఎదుర్కొంటున్న కష్టాల దృష్ట్యా ప్రజలు సుదృఢ గ్రామ ఆత్మవిశ్వాస స్ఫూర్తిగల వారుగాను వైఖరిని మార్చుకోవాలి అని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఓ. పుల్లారెడ్డి ఇక్కడ అన్నారు.

లయన్స్‌క్లబ్ ప్రాంతీయ తృతీయ సమ్మేళనంలో మాట్లాడుతూ శ్రీ పుల్లారెడ్డి ప్రజల్లో రక్షణోద్యమ స్ఫూర్తి కలగాలన్నారు. పారిశ్రమిక సమైక్యతా సాధన కూడా జరగాలన్నారు. ఈ లక్ష్యాల సాధనకు లయన్స్‌క్లబ్ జరుపవలసిన కృషి ఎంతైనా ఉందని శ్రీ పుల్లారెడ్డి పేర్కొన్నారు.

లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ జిల్లా గవర్నర్ శ్రీ జి. కె. చామోదర రావు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర, మద్రాసు ప్రాంతాల నుండి 500 మంది లయన్స్‌క్లబ్ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరైనారు.

96కు బాలానందం బాలల స్వాగతోత్సవం

హైదరాబాదు, డిసెం 28

స్థానిక బాలల క్లబ్బులకు సంబంధించిన బాలలు జాతీయ రక్షణ నిధికి వసూలుచేసిన ద్రవ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి క్రొత్త సంవత్సరాది సాయంకాలము ఆంధ్ర యువతీ మండలి హాలువద్దు అందజేయబడుతుంది. ఆ దినం 65 గురికి విడ్కోలు 66 గురికి ఆహ్వానము. బాలలచే నృత్య నాట్య ప్రదర్శనలు ఉంటాయి.



ఈనెల 19 వ తేదీన విశాఖపట్టణంలో రాణిచంద్రమణిదేవి పిల్లలఆస్పత్రికి ముఖ్యమంత్రి శ్రీ బెజ్వోనంద రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమానికి కేంద్ర సాంఘిక భద్రతాశాఖ ఉప మంత్రి ఆర్. జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

లేఖావళి

ఆహార కొరతకు ముఖ్యకారణాలు

అయ్యా!

ఈనాడు దేశంలో ఆహారకొరత ఏర్పడి రాజకీయనాయకులను ప్రజలను అందరిని కలవరపరుస్తున్నది. అటే ఈ ఆహారసమస్యకు కారణమేమి? దీనికి బాధ్యులు ఎవరు అని వాస్తవికంగా ఆలోచించాలి, ప్రభుత్వమా, వర్తకులా రైతులా ఎవరు కారణం అని ఆలోచించాలి,

మనం స్వాతంత్ర్యం పొందిన నాటి నుండి కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది. 18 సంవత్సరాలనుంచి కూడ కాంగ్రెసు ప్రభుత్వం ఆహార సమస్యవట్ల యేమాత్రం శ్రద్ధవహించ లేదు రైతులకు సకాలంలో ఋణము లివ్వడం, సరిపోయే ఎరువులు సరఫరా చేయడంలో అలక్ష్యం జరిగింది పంటలు తక్కువయిపోయాయి.

ఋణములుఇస్తే అందులో 5 నుంచి 10 శాతమువరకు సామన్యముగా ప్రభుత్వాధికారుల అవినీతికి బలియై పోతున్నదంటే అతిశయోక్తిలేదు.

కుటుంబ నియంత్రణం అనుసరుకు పెద్ద ప్రణాళికలు, కమిటీలువేసి అక్షరాలు ఖర్చుపెట్టిన మన ప్రభుత్వము 1 శాతం కూడ అమలు పర్చలేక పోయింది. కావలసినంత సిబ్బంది ఉన్నారు. కానీ కార్యక్షుద్ధిలేదు. నగరాలలో మాత్రం ప్రచారంచేసి పూర్లలో పూరకొంటారు, నేడు రోజురోజుకు తగురీతంగా పెరిగిపోతున్న జనాభాకు సరిపోయేటంత ఆహార ధాన్యాలు ఉత్పత్తికానపుడు ఆహార ధాన్యాల కొరత యేర్పడక యేమవుతుంది. కాని మన ప్రభుత్వం, మననాయకులు దీని కంతా వర్తకులదే బాధ్యత అంటూ వర్తకులమీదికి నెట్టి వేస్తున్నారు-వర్తకులమీద నిందవేస్తే ప్రజలకు ఓదార్పు ఉంటుంది. రాజకీయ నాయకులకు తృప్తిఉంటుంది. ఇక ఇలాగే సమయం గడుస్తుంటుంది. కాని అసలుసమస్య తీరదు, వర్తకులు కొంతలాభమునకు ఆమ్ముకొంటారు. వర్తకులలో కొందరు అధికలాభాలు, గడించేవారు కూడా లేకపోలేదు. కాని కొందరు అలా ప్రవర్తించినందువల్ల ప్రతివర్తకుని ఒక దొంగగా, పచ్చి మోసగాడుగా, బ్లాక్ మార్కెటీర్‌గా ప్రచారం చేయడం న్యాయంకాదు.

ప్రభుత్వ విధానాలవల్ల ఈనాడు ధరలు ఎక్కువయ్యాయని నిస్సంశయముగా చెప్పవచ్చు ప్రభుత్వం కంట్రోళ్ళను ప్రవేశపెట్టడంవల్లను, ఒకజిల్లా నుండి మరియొక జిల్లాకు ధాన్యము రవాణా నిషేధపు ఉత్తర్వువల్లను ఇలాంటి విషమస్థితియేర్పడింది. ఈవాటి కంట్రోళ్ళ వల్ల గ్రామసీమలలో స్వేచ్ఛగా ఆహారధాన్యాల వ్యాపారము జరుగడంలేదు.

ఫుడ్ కార్పొరేషన్ అధికారులు, సేల్సుటాక్సు అధికారులు, సివిల్ సప్లయీస్ అధికారులు, పోలీసు సబిన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్ళు ఒకరేమి ప్రభుత్వోద్యోగులు కొందరు అవినీతితో వర్తకులవద్దనుంచి డబ్బులాగడానికి ప్రయత్నంచేసి, ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. అప్పుడు వర్తకుడు చేసేదిలేక వారందరికి ముట్టచెప్పినపైసలు ఖర్చులో చూచుకొని ధరలు హెచ్చించడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

కాని ప్రత్యక్షంగా ప్రభుత్వము కంట్రోళ్ళవల్లను, పరోక్షంగా ప్రభుత్వాధికారులు వల్లను ధరలు అధికమై దొంగరవాణాను ప్రోత్సాహించడానికి అవకాశాలు కల్గుతున్నాయి. అంతేగాదు ప్రభుత్వం ఆమధ్య సేల్సుటాక్సు అధికం చేసింది. ఇది యెక్కమాత్రం సమంజసముకాదు.

పాఠ్యపుస్తకాల పునర్ముద్రణకు ఇండో - సోవియట్ సంయుక్త కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

ఇక్కడ నెలకొల్పబడిన రష్యన్ విద్యాధ్యయన సంస్థలోనూ, పారాయోలోని భారత సాంకేతిక విద్యాసంస్థలోనూ 1967నుండి, ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా రష్యన్ భాషనూ, మెకానికల్ ఇంజనీరింగులోనూ తరగతులు ప్రారంభించబడతాయి. వీటికి కావలసిన పాఠ్యగ్రంథాలను సోవియట్ యూనియన్ సప్లయిచేస్తుంది.

పాఠ్యపుస్తకాల పునర్ముద్రణ విషయం చర్చించడానికి ఇటీవల ఢిల్లీలో సమావేశమైన ఇండో - సోవియట్ సంయుక్త కమిటీ చేసిన నిర్ణయాలలో ఈ విషయము ఒకటి. ఆ సమావేశానికి భారత విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కృపాల్ అధ్యక్షత వహించారు. సంయుక్త కమిటీ అధ్యక్షులుకూడ ఆయనే. సోవియట్ దేశములో ఉన్నత ప్రత్యేక సెకండరీ విద్యామంత్రిత్వశాఖలో మెథడికల్ శాఖ ప్రధానాధికారి ఆచార్య ఎస్. ఎ. షుమకోవ్, సోవియట్ ప్రతినిధి వర్గానికి నాయకత్వము వహించారు.

1966 ఫిబ్రవరి నెలలో ఇరుపురు భారతీయ నిపుణులు 6 వారాలపాటు సోవియట్ దేశములో పర్యటించి, ఇంజనీరింగు శాస్త్రములో అక్కడ నడుపబడుతూన్న ఉత్తర ప్రత్యుత్తరాల తరగతులను పరిశీలించాలని కూడా అంగీకరింపబడింది.

పాఠ్యపుస్తకాలను వాయగలశక్తి సామర్థ్యాలూ, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమూ భారతీయులకున్నప్పటికీ, వాటిని అచ్చువేసే అవకాశాలు ఈదేశములో లేవని కమిటీ సభ్యులు అభిప్రాయ పడ్డారు. ఈ చిక్కును అధిగమించడం కోసము, రష్యన్ నిపుణుల సహాయముతో భారతీయ రచయితలచే తయారు చేయబడిన పాఠ్యగ్రంథాలను సోవియట్ దేశంలో ముద్రించాలని నిర్ణయించబడింది. కాని యీ సమస్యను శాశ్వతముగా పరిష్కరించడము కోసము, సోవియట్ సహాయముతో అలాంటి ముద్రణాలయాలను భారత దేశములోనే నెలకొల్పాలని భారతీయ సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

పర్యిణలో వర్తకులుకూడ ఒక భాగమేకనుక ప్రజాస్వామిక ప్రభుత్వం వర్తకులపై, అకారణంగా నింద వేయదని ఆశిస్తు, ఆహార సమస్య పరిష్కారానికి క్రింది సూచనలను, పరిశీలించగలదని ఆశిస్తున్నాము.

(1) కంట్రోళ్లు మొదలగునవి తొలగించి, స్వేచ్ఛావాణా, వ్యాపారాన్ని రాష్ట్రంలో అమలుపర్చాలి.

(2) కుటుంబ నియంత్రణాన్ని గట్టిగా అమలుపర్చి, పూరూరా తీవ్ర ప్రచారం కొనసాగించాలి.

(3) రైతులకు విరివిగా సకాలములో ఋణములిచ్చి తోడ్పడాలి.

(4) రైతులకు సమృద్ధిగా ఎరువులు, రసాయనికమందులు సరఫరా చేసి వాటిని వాడేవిధానాలు అందచేయాలి

(5) ప్రభుత్వ అధికారులలోని అవినీతిని పూర్తిగా తొలగించడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

(6) ఒక జిల్లానుండి మరియొక జిల్లాకు ధాన్యం రవాణా నిషేధపుటుత్తర్వును ఉపసంహరించుకోవాలి.

(7) అక్రమధాన్య నిల్వదారులను కఠినముగా శిక్షించాలి.

వాస్తవికంగా ఆలోచించి, తగు కట్టుదిట్టమైన సత్వరచర్యలు తీసుకొని ఆహార సమస్యాపరిష్కారానికి కృషిచేసి రాష్ట్రంలో కరువు, కాటకాలను లేకుండా చేయగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు
బూరంజనాథ్
చెన్నూరిబాబురావు
చందనాథ్.

వైద్యసౌకర్యము

(మొదటిపేజి తరువాయి)

డా॥ సేథ్ లైసెన్సియేట్ వైద్యము కోర్సు చదివిన వారెందరు ఇప్పుడు గ్రామాలలో ఉంటున్నారో తెలుపాల్సిందిగా రాజకీయవేత్తల్ని కోరారు. ఉద్యోగుల భీమావధకం క్రింద డాక్టర్ల కాపిటేషన్ ఫీజు తగ్గించరాదనికూడా ఆయన సూచించారు.

గుజరాత్ గవర్నరు అభిభాషణ

41వ అఖిల భారత మెడికల్ కాన్ఫరెన్సును నేడు గుజరాత్ గవర్నర్ శ్రీ నిత్యానంద కానుంగో ప్రారంభించారు. దేశ వాస్తవ్యంగా వెయ్యి మంది పైగా ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. ఇవి మూడు దినాలు జరుగుతాయి.

వైద్యవృత్తిలో ఉన్నవారు తమ వృత్తిపట్ల నిజాయతీ పూర్వకమయిన విశ్వాసాన్ని కలిగి ఉండి ప్రజాభిరుచిని కూడా రూపొందించి వైద్యవృత్తిని ప్రజలు గతిలేక అభిమానించడము కాక హృదయ పూర్వకముగా అభిమానించేట్లు చేసుకోవాలని గుజరాత్ గవర్నర్ శ్రీ కానుంగో వైద్యులకు విజ్ఞప్తి చేశారు. సైన్సు అతివేగంగా పురోగమిస్తున్న ఈయుగంలో వైద్యవృత్తి కూడా అందుకు అనువుగా పురోగమించాలని ఆయన ఆశించారు. ప్రజల సంఖ్యకు తగినంతమంది డాక్టర్లు లేని పరిస్థితిపట్ల ఆయన విచారాన్ని వ్యక్తంచేశారు.

వైద్యము పొందాలంటే ఈనాడు చాలా ఖర్చుతని. రోగుల ఆర్థిక పరిస్థితుల్నికూడా గమనించి మంచి డాక్టర్లు సాయపడడము తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడము లక్ష్యముగా ఉంచుకోవాలని శ్రీ నిత్యానంద కానుంగో చెప్పారు. డాక్టర్ల ప్రాథమికధర్మము సాధారణ పౌరుని ఆదుకోడమని ఆయనఅన్నారు. కొన్నికొన్ని నగరాలలో వైద్యం యొక్క ఖర్చుతో కూడినదో ప్రస్తావిస్తూ గుజరాత్ గవర్నర్ శ్రీ కానుంగో ఆ నగరాల్లో మరణించడమే ఖర్చుతో కూడినది కాబట్టి ఆలాంటిచోట్ల మరణించ దలుచు కోవడం లేదన్నారు.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్

హైదరాబాద్ డివిజనల్ ఆఫీస్;

ప్రకటన

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ డివిజనల్ ఆఫీసుచే హైదరాబాద్ జిల్లా కవ్వెర పోస్టు కొలాయ్‌గూడ గ్రామనివాసి శ్రీ గడ్డం భద్రయ్యగారి పేర యివ్వబడిన జీవిత భీమా పాలసీ నెంబరు. 875570097 పోయినది. యీ తేదీ నుండి నెల్రోజుల లోపు అత్యంత రములు అందనియెడల డూప్లికేట్ పాలసీ యివ్వబడును.

(సం) బి. రాము
డివిజనల్ మేనేజర్,
హైదరాబాద్- 29-12-65

నెం. ఐ. టి. టి. డబ్ల్యు. ఎ. ఎఫ్. స్టేషన్

బేగంపేట, హైదరాబాద్

దిగువ నుదాహరించిన కంట్రాక్టులకు 1-4-66 నుం/ 31-3-1967 వరకు ఆమోదింపబడి. పని తత్వ కంట్రాక్టర్ల నుండి. భారతాధ్యక్షుని తరపున కమాండింగ్ ఆఫీసర్‌చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

I. తినుబండారముల సప్లయి: కోరబడిన (మేలురకం) తినుబండార పదార్థముల షుమారు మొత్తం: దిగువ ప్రకారం: చింతపండు (ఇమ్లి) (డబ్ల్యు/ఆటీ చిత్తనములు)-298 కిలో/గ్రామ్స్, పసుపు (హల్ది)-284 (హోల్) కి. గ్రామ్స్, ఎండు మిరపకాయలు (మిరి) (హోల్) 670 కి. గ్రామ్స్, ధనియాలు (ధనియ) హోల్-404 కి. గ్రామ్స్, అల్లం (లస్సన్) 256 కి. గ్రామ్స్, జీలకర్ర (జీర) 106 కి. గ్రామ్స్, గరంమసాలా: దాల్చినచెక్క (దాలచిని-80 కి. గ్రామ్స్, యాలకులు (ఇలాచి మోతి)-27 కి. గ్రామ్స్, లవంగాలు (లవంగ్)-80 కి. గ్రామ్స్, సోపుగింజలు (సోప్)-10 కి. గ్రామ్స్, మెంతులు (మేతి)-48 కి. గ్రామ్స్, గసగసాలు (ఖస్ ఖస్)-122 కిలో/గ్రామ్స్, ఇంగువ (హింగ్)-81 కిలో/గ్రామ్స్, మిరియాలు (కాలిమిర్చి) 97 కి. గ్రామ్స్, అవాలు (రాయి) 107 కి. గ్రామ్స్, అంచనా నిర్వహణ: రు 9800/ ధరావతు పైకం రు. 800/ సెక్యూరిటీ డిపాజిట్ రు. 1000/-

II. ఏర్‌మన్ సర్వీస్ యూనిఫారం మార్పు/రిపేరుకు పైలరింగ్ సర్వీస్ తయారీ: అంచనా నిర్వహణ: రు. 2,500/-, ధరావతు పైకం రు. 100/-, సెక్యూరిటీ డిపాజిట్ రు. 500/-

III. క్వార్టర్ అండ్ సిక్ క్వార్టర్స్ వాషింగ్ సర్వీసులు: అంచనా నిర్వహణ. రు 8,500/- ధరావతు పైకం రు. 100/-. సెక్యూరిటీ డిపాజిట్ రు. 500/-

IV. ఏర్‌మన్స్ వింటర్ యూనిఫారమల డ్రైక్లీనింగ్: అంచనా నిర్వహణ: రు. 1,000/- ధరావతు పైకం రు 10 /-, సెక్యూరిటీ డిపాజిట్ రు. 500/-

V. ఫ్లయిట్ క్యాడెట్స్ వాషింగ్ సర్వీసులు: అంచనా నిర్వహణ: రు 7,500/-, ధరావతు పైకం రు. 200/-, సెక్యూరిటీ డిపాజిట్: రు. 700/-

షెడ్యూల్స్‌లో టెండర్ ఫారములు: ఈ స్టేషన్ సీనియర్ ఎక్విప్‌మెంట్ ఆఫీసర్ కార్యాలయమునుండి పనిరోజులలో ఉ॥ 9-00 నుండి 11-30 మధ్యన దరఖాస్తుపైన వ్యక్తిగతంగా కాని లేక పోస్టు ద్వారా కాని 10-1-66 వరకు పొందవచ్చును. టెండర్ దాఖల్లు ధరావతు పైకం మొదటి అంశమునకు నగదు రు. 800/- ఐదవ అంశమునకు రు. 200/- మరియు రెండు నుండి నాల్గు వరకుగల అంశములకు 100/- ఈ స్టేషన్ సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేయుట లేక గుర్తింపబడిన ఏ బ్యాంకునుండైన కాల్ రసీదులో చెల్లించవలెను. సి. డి. ఎ. (ఎ. ఎఫ్) లేక సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ వద్దవున్న ఏపైకమైన ధరావతు పైకంగా పరిగణించబడదు. ధరావతు పైకం లేకుండా మరియు వర్తకుల సీల్డు నమూనాలు లేకుండా వచ్చే టెండర్లు పరిశీలించబడవు.

టెండర్ల వెంట ధరావతు పైకం పదార్థముల నమూనాలు ఇన్‌కంటాక్స్ అధికారిచే సంతకం చేయబడిన ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ల ఆకవరచి ఈ స్టేషన్ సీనియర్ అడ్మిన్స్ట్రేటివ్ ఆఫీసర్‌కు 15-1-1966 ఉ॥ 10-0 గం. వరకు అందజేయవలెను. టెండర్లు 15-1-66 ఉ॥ 10-30కు హాజరయిన టెండర్ దాఖల్ల సమక్షంలో తెరచి పేర్కొనబడినరేట్లు చదివి వినిపించబడును. కాంపిటెంట్ ఫైనాన్షియల్ అధికారి తక్కువ టెండర్ అంగీకరించుటకు బద్ధుడు కాడు మరియు ఏ కారణము చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలిగియున్నాడు. DA-I(207)/6

31-12-65 శుక్రవారం సా॥ 2-30 కు

మ్యాట్నీతో ప్రారంభం

సురేష్ ప్రొడక్షన్స్:

"రాముడు-భీముడు"

(కొత్త ప్రింటు)

నా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజనాల,

దర్శకత్వం: చాణక్య నిర్మాత: రామానాయుడు

సాగర్- హైదరాబాద్

ఒక వారం మాత్రమే

ప్రతిరోజు 3 ఆటలు